# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 101 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజీలు : 8, వెల రూ. 5, శనివారం - 20 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



శ్రీవారి దర్శనానికి కంపార్టుమెంట్లన్ని నిండి వెలుపల క్యూలైన్లో భక్తులు

నిన్న శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 67,223 కాగా, భక్తుల సంఖ్య 24,549.

శ్రీవారి హుండి ఆదాయం 4.66 కోట్లు, శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయం

తిరుపతి: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనానికి కంపార్టుమెంట్లన్ని నిండి వెలుపల క్యూలైన్లో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 20 గంటలు, ప్రత్యేక దర్శనానికి 5 గంటలు సమయం పడుతోంది. నిన్న శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 67,223 కాగా, నిన్న తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య 24,549. నిన్న శ్రీవారి హుండి ఆదాయం 4.66 కోట్లు, శ్రీగోవిందరాజ స్వామివారి మిగతా..2లో

# రొట్టెల పండుగకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేసిన చంద్రబాబు..

- బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగ ఉత్సవాలు కొనసాగతున్నాయి..
- ఈ వేడుకలు నేటితో మూడోరోజుకి చేరాయి.
- వేడుకల నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.
- నెల్లూరులో రొట్టెల పండుగను సందడిగా నిర్వహిస్తున్నారు.
- బారా షాహీ దర్గా అంటే తనకు కూడా నమ్మకమని పేర్కొన్నారు.




నెల్లూరు జిల్లాలోని బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగ ఉత్సవాలు కొనసాగతున్నాయి.. ఈ వేడుకలు నేటితో మూడోరోజుకి చేరాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అమరావతిలోని సచివాలయం నుంచి నేడు అక్కడికి వచ్చిన భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రొట్టెల పండగకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేడుకల నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినందుకు నిర్వహకులను అయన అభినందించారు.. కాగా, ఈ పండుగ ఉత్సవాలు మరో రెండు రోజులు కొనసాగనున్నాయి.. నెల్లూరు: నెల్లూరులో రొట్టెల పండుగను సందడిగా నిర్వహిస్తున్నారు. దీనికి పెద్ద సంఖ్యలో జనాలు హాజరవుతున్నారు. దీనికి 20 లక్షల మంది వరకూ వస్తారని అంచనాగా ఉంది. ఈ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. రొట్టెల పండుగ వద్ద భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. మిగతా..2లో

## వాయుగుండంగా మారిన అల్పపీడనం..



- శుక్రవారం వాయుగుండంగా మారిందని వాతావరణ కేంద్రం పేర్కొంది.
- ఒడిశా పూరీకి ఆగ్నేయంగా 70 కిలోమీటర్ల, ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా 240 కిలోమీటర్ల
- శనివారం తెల్లవారు జామున వాయువ్యదిశగా పయణించి
- రాగల రెండురోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాన్ని ఆనుకొని వాయువ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శుక్రవారం వాయుగుండంగా మారిందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పూరీకి ఆగ్నేయంగా 70 కిలోమీటర్ల, మిగతా..2లో

# యూపీ ప్రభుత్వంపై మండిపడ్డ ప్రియాంక గాంధీ

యూపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. కులం, మతం, భాష లేదా మరే ఇతర ప్రాతిపదికన వివక్ష చూపబడదంటూ ప్రతీ పౌరుడికి మన రాజ్యాంగం హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ గుర్తు చేశారు.




హైదరాబాద్: కన్వర్ యాత్ర సాగే మార్గంలో హెూటల్ యజమానులు, సిబ్బంది పేర్లు తప్పక ప్రదర్శించాలంటూ యూపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఇది మన రాజ్యాంగంపైన, మన ప్రజాస్వామ్యంపైన, మన సంస్కృతిపైన దాడిగా ఆమె అభివర్ణించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. ఈ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని యోగి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ ఆదేశాలు జారీ చేసిన ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కులం, మతం, భాష లేదా మరే ఇతర ప్రాతిపదికన వివక్ష చూపబడదంటూ ప్రతీ పౌరుడికి మన రాజ్యాంగం హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ గుర్తు చేశారు. అయితే యూపీ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు మాత్రం సమాజాన్ని కుల, మతాల ఆధారంగా విభజించేలా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. అంతేకాదు.. రాజ్యాంగానికి వ్యతరేకంగా ఈ ఆదేశాలున్నాయన్నారు. కవరియాస్ హరియాణలోని కన్వర్ నుంచి హరిద్వార్ వరకు ఈ యాత్ర చేయనున్నారు. ఆ క్రమంలో ఈ యాత్ర జులై 22న కన్వర్లో ప్రారంభమవుతుంది. ఆగస్ట్ 2వ తేదీన హరిద్వార్లో ఈ యాత్ర ముగుస్తుంది. మిగతా..2లో




## తెలంగాణలో రేవంత్ చేసినట్టే... ఏపీలో రుణమాఫీ చేయాలి: షర్మిల

- తెలంగాణలో రుణమాఫీ చేయడంపై షర్మిల హర్షం
- ఏపీ రైతులు అన్ని విధాలుగా చితికిపోయారని వ్యాఖ్య
- రుణమాఫీ చేసి ఆదుకోవాలని విన్నపం మిగతా..2లో

# వినుకొండలో పరామర్శ తర్వాత జగన్ సంచలన ప్రకటన

- పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
- ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ అరాచక పాలన రాజ్యమేలుతోందని ఆరోపించారు.
- రషీద్ హత్యకేసుపై హైకోర్టులో కేసు వేస్తామన్నారు.
- పుంగనూరులో గురువారం నాడు ఎమ్మెల్యే, ఎంపీల పైనా రాళ్లు వేశారని మీడియాకు వివరించారు.

వివరాలు 2లో..




## డిసెంబర్ లో గ్రూప్ 2 పరీక్ష - డిప్యూటీ సీఎం భట్టి



గ్రూప్ 2 అభ్యర్థులతో సచివాలయంలో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఓవర్ లాపింగ్ లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.




## వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలి : సీఎం చంద్రబాబు

- ఆంధ్రప్రదేశ్ 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చంద్రబాబు చర్చించారు.
- సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం

అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని మిగతా..2లో

# స్కిల్ యూనివర్సిటీపై సీఎం కీలక ఆదేశాలు

స్కిల్ యూనివర్సిటీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

యూనివర్సిటీ సంబంధించిన పలు విషయాలపై అధికారులతో (శుక్రవారం) సమావేశం అయ్యారు.

ఢిల్లీ, హర్యానా తరహాలో తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీకి ముసాయిదాను అధికారులు సిద్ధం చేశారు.

యూనివర్సిటీలో సర్టిఫికేషన్ కోర్సులు, డిప్లొమా కోర్సులకు సంబంధించి సీఎం, డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు.




హైదరాబాద్: స్కిల్ యూనివర్సిటీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. యూనివర్సిటీ సంబంధించిన పలు విషయాలపై అధికారులతో (శుక్రవారం) సమావేశం అయ్యారు. ప్రముఖ విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో మిగతా..2లో

## ఎయిర్పోర్టులో ప్రయాణీకులకు అదనపు సీట్స్, ఫుడ్ అందించాలి: మంత్రి రామ్మోహన్ నాయుడు



ఈ నేపథ్యంలో ప్రయాణీకుల ఇబ్బందులకు దృష్టిపెట్టుకుని వారికి తగిన ఏర్పాట్లు చేయాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

ప్రయాణికుల పట్ల విమానాశ్రయ అధికారులు, విమానయాన సంస్థలు సానుభూతితో వ్యవహరించాలి.

విమాన సర్వీసుల రాకపోకలపై ఎలాంటి అప్డేట్ ఉన్నా ప్రయాణీకులకు వెంటనే తెలియజేయాలని ఆదేశించినట్టు తెలిపారు. మిగతా..2లో

## వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ
# విజన్ ఉండాలి : సీఎం చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి..)

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చంద్రబాబు చర్చించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు శుక్రవారం సమావేశమయ్యారు. వికసిత్ భారత్ -2047 కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ తో చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 కోసం విజన్ ప్రణాళికపై నీతి ఆయోగ్ సీఈవో, ప్రతినిధులు, నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్ తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ప్రభుత్వాలు విజన్ తో పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో సంస్కరణలు, విజన్ తో వచ్చిన ఫలితాలు మనం చూశాం. నేడు వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2047 సిద్ధం చేసుకుని ప్రయాణం సాగించాలి. వినూత్న ఆలోచనతో, టెక్నాలజీని ఉపయోగించుకుని పేదరికం లేని సమాజం సాధించాలి. అందుకు అనుగుణంగా వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ విజన్ 2047 సిద్ధం చేయాలి. జనాభా సమతుల్యతపై లోతైన కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలి. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి. అమరావతి, వైజాగ్ ఎఐ హబ్స్ గా రూపొందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రంలో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రతి సామాన్యుడికీ ఫలాలు అందాలి.. రాష్ట్ర స్థాయి నుంచి మండల, కుటుంబ స్థాయి వరకు ఒక యునిట్ గా ప్రణాళికలు రచించాలి. అప్పుడే విజన్ డాక్యుమెంట్ కు సార్థకత చేకూరుతుంది. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను తీసుకురావడంతో పాటు, ప్రకృతికి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా విధానాలు ఉండాలి. సీమలో హార్టికల్చర్ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తే రైతులు లబ్ధి పొందుతారు. రాష్ట్ర ప్రగతిలో కీలకమైన విద్యుత్ రంగంలో రానున్న రోజుల్లో అనూహ్య మార్పులు వస్తాయి...వాటికి అనుగుణంగా వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి. మానవ వనరుల విషయంలో నైపుణ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు సిలబస్ రూపొందించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు. కొత్త టెక్నాలజీని, అవకాశాలను అందిపుచ్చుకునే విధానాలు విజన్ డాక్యుమెంట్ లో ఉండాలన్నారు. సంపద సృష్టికి దోహదపడే పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఐఐటి, ఐఐఎం, ఐ.ఎస్.బీ వంటి సంస్థలు, మేధావులు, నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ సిద్ధం చేయాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మారుమూల గ్రామంలో ఉన్న సామాన్య వ్యక్తికి కూడా ఫలితాలు అందేలా విజన్ ఉండాలని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్ పై మరిన్ని సమావేశాలు, సమాలోచనలు జరిపి...దాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి భావించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ లో గ్రూప్ 2 పరీక్ష - డిప్యూటీ సీఎం భట్టి

(మొదటి పేజి తరువాయి..)

గ్రూప్ 2 అభ్యర్థులతో సచివాలయంలో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలిస్తామని డిసెంబర్ చివరి వారంలో నిర్వహణకు సాధ్యా సాధ్యులపై అధికారులతో చర్చిస్తామన్నారు. నిరుద్యోగుల కోరిక మేరకు డిసెంబర్ చివరివారానికి గ్రూప్ 2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలించాలంటూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం భట్టి. మూడు నెలల కాలంలోనే 54 వేల ఉద్యోగాలకు మోక్షం కల్పించామని ఉద్యోగ ఖాళీలు వెతికి జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తాం, ఓవర్ లాపింగ్ లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసమని గత ప్రభుత్వం మొదటి పది సంవత్సరాల్లో ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే లక్షలాది కుటుంబాలు స్థిరపడేవి అంటూ పేర్కొన్నారు. సీఎల్పీ నేతగా నేను, పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు నిరుద్యోగులు లేవనెత్తిన అంశాలనే మా పార్టీ ఎన్నికల ఎజెండాగా చేసుకున్నాం. సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు.. తెలంగాణ బిడ్డలకు ఎంత తొందరగా ఉద్యోగాలు ఇస్తే అంత మంచిది.. ఎన్నికల్లో హామీ ఇచ్చాం మనస్సాక్షికి సమాధానం చెప్పాలన్నారని వివరించారు.

# వాయుగుండంగా మారిన అల్పపీడనం..

(మొదటి పేజి తరువాయి..)

ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా 240 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. శనివారం తెల్లవారు జామున వాయువ్యదిశగా పయణించి.. పూరీ సమయంలో ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి 24గంటల్లో క్రమంగా బలహీనపడుతుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల రెండురోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్%ొ% ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## తెలంగాణలో రేవంత్ చేసినట్టే...
# ఏపీలో రుణమాఫీ చేయాలి: షర్మిల

(మొదటి పేజి తరువాయి..)

తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన వరం రుణమాఫీ అని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల కొనియాడారు. రుణమాఫీతో రైతుల కళ్లలో ఆనందం తిరిగి వచ్చిందని చెప్పారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విధంగానే ఏపీ ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. 15 ఏళ్ల క్రితం దేశ వ్యాప్తంగా ఒకే విడత రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. ఎన్నికల వేళ రాహుల్ గాంధీ చేసిన వాగ్దానం సాకారమయిందని... తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రైతుల తలసరి అప్పులో తొలి స్థానంలో ఉన్న ఏపీలో రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అన్ని విధాలుగా చితికిపోయిన రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరుతున్నామని చెప్పారు.

## వినుకొండలో పరామర్శ తర్వాత
# జగన్ సంచలన ప్రకటన

(మొదటి పేజి తరువాయి..)

అమరావతి/పల్నాడు జిల్లా: వినుకొండలో హత్యకు గురైన రషీద్ కుటుంబ సభ్యులను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన.. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ అరాచక పాలన రాజ్యమేలుతోందని ఆరోపించారు. హత్యలు, అరాచకాలు పెచ్చుమీరాయని షాకింగ్ కామెంట్స్ చేశారు.

కోర్టుకు వెళ్తాం..!

రషీద్ హత్యకేసుపై హైకోర్టులో కేసు వేస్తామన్నారు. రాజకీయ కక్షలతోనే రషీద్ హత్య జరిగిందని.. అయితే పోలీసులు మాత్రం వ్యక్తిగత కారణాలంటూ క్రియేట్ చేశారని ఆయన మండిపడ్డారు. పుంగనూరులో గురువారం నాడు ఎమ్మెల్యే, ఎంపీల పైనా రాళ్లు వేశారని మీడియాకు వివరించారు.

ఏమైనా చేయొచ్చా..?

'రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు.. లా అండ్ ఆర్డర్ లేదు. తెలుగుదేశం వాళ్లు ఎవరినైనా కొట్టచ్చు.. చంపొచ్చా..? వాళ్లు ఏ అరాచకం చేసినా పోలీసులు పట్టించుకోరా..? పోలీసులు తిరిగి బాధితులపైనే కేసులు బనాయిస్తున్నారు. 45 రోజుల్లో 36 రాజకీయ హత్యలు జరిగాయి. 45 రోజుల్లో 300కి పైగా హత్యాయత్నాలు జరిగాయి. 560 చోట్ల ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు. 490 కోట్ల మేర ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. ఇవికాక వెయ్యికిపైగా దాడులు, దౌర్జన్యాలు జరిగాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్నవి ఇవే. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. టీడీపీ నేతలు దాడులు, హత్యలు చేస్తున్నారు. అందరి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు' అని కూటమి సర్కార్‌పై వైఎస్ జగన్ సంచలన ఆరోపణలే చేశారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

(మొదటి పేజి తరువాయి..)

ఆలయంలో గత మూడు రోజులుగా చేపట్టిన జ్యేష్టాభిషేక మహోత్సవం గురువారంతో ఘనంగా ముగిసింది. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం కవచాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. తర్వాత అర్చకులు శతకలశ స్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి ఉత్సవమూర్తులను ఆలయంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి అక్కడ వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. కవచ ప్రతిష్ట, అక్షతారోహణం నిర్వహించి బ్రహ్మఘోష వినిపించారు. ఆస్థానం చేపట్టారు. తర్వాత కవచాలకు పూజలు, హారతి సమర్పించి స్వామి, అమ్మవార్లకు కవచ సమర్పణ చేశారు. సాయంత్రం ఉభయ నాంచారులతో కలిసి స్వామివారు తిరుచ్చిపై అధిరోహించి ఆలయ ప్రధాన వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు నారాయణ, మోహన్రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు ధనుంజయులు, రాధాకృష్ణ పాల్గొన్నారు..

# స్కిల్ యూనివర్సిటీపై సీఎం కీలక ఆదేశాలు

(మొదటి పేజి తరువాయి..)

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళి, పలువురు రిటైర్డ్ ఐఏఎస్? అధికారులు హాజరయ్యారు.ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఢిల్లీ, హర్యానా తరహాలో తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీకి ముసాయిదాను అధికారులు సిద్ధం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు పెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ముసాయిదాలోని అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో సర్టిఫికేషన్ కోర్సులు, డిప్లొమా కోర్సులకు సంబంధించి సీఎం, డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు. కోర్సుల విషయంలో డిమాండ్ ఎక్కువగా ఉన్న రంగాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.యూనివర్సిటీ సంస్థాగత నిర్మాణంపై పలు కీలక సూచనలు చేశారు. శిక్షణ పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి ముందుగానే వివిధ కంపెనీలతో చర్చించాలని సూచించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిధుల విషయంలో రాజీపడొద్దని సీఎం సూచించారు. పూర్తిస్థాయి ముసాయిదా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు పెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

రేపు బాధ్యతలు స్వీకరించనున్న కేశవరావు

కాగా.. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా మాజీ ఎంపీ కే శవరావు రేపు(శనివారం) బాధ్యతలు స్వీకరించనున్నారు. సెక్రటేరియట్‌లో బాధ్యతలను కేశవరావు స్వీకరించునున్నారు. ఇటీవలే కేశవరావును ప్రభుత్వ సలహాదారుగా రాష్ట్ర సర్కార్ నియమించిన విషయం తెలిసిందే.

## రొట్టెల పండుగకు రూ.5 కోట్ల
# నిధులు విడుదల చేసిన చంద్రబాబు..

(మొదటి పేజి తరువాయి..)

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు నారాయణ, ఆనం, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, ప్రశాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. బారాషహీద్ దర్గా చరిత్ర చాలా గొప్పదని అన్నారు. భక్తులు నమ్మకం మరింత గొప్పదన్నారు. బారా షాహీ దర్గా అంటే తనకు కూడా నమ్మకమని పేర్కొన్నారు. " రొట్టెలు పంచుకోవడం, కోర్కెలు తీరడం, ప్రార్ధనలు చేయడం భాగంగా రొట్టెల పండుగ గొప్పదని పేర్కొన్నారు. కోర్కెలు తీరిన తర్వాత మళ్లీ వచ్చి మరొకరికి ఇవ్వడం నమ్మకం" అని పేర్కొన్నారు. సర్వమత సమ్మేళనాన్ని ఇక్కడ చూడవచ్చని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాకెట్ లాంచ్ చేయాలన్నా దేవుడిని ప్రార్థించి చేస్తున్నామని చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎవరికి నమ్మకమైన దేవుడిని, వారు ప్రార్థించాలని సీఎం పేర్కొన్నారు. కోర్కెలు కోరుకుని, మళ్లీ వచ్చే ఏడాది వచ్చి మొక్కులు తీర్చుకోవాలని చంద్రబాబు సూచించారు. 20 లక్షల మంది భక్తులు రొట్టెలు పండుగకు వస్తున్నారన్నారు. రూ.5 కోట్లు నిధులు కేటాయించామని.. రొట్టెల పండుగకి అంతర్జాతీయ గుర్తింపు తెస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పుల్లో ఉందని... సంపద సృష్టిస్తామనే నమ్మకం ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం కావాలని.. ఖజానా నిండాలని ఆరు రొట్టెలు వదలాలని చంద్రబాబు సూచించారు.

## ఎయిర్పోర్టులో ప్రయాణీకులకు అదనపు సీట్స్, ఫుడ్
# అందించాలి: మంత్రి రామ్మోహన్ నాయుడు

(మొదటి పేజి తరువాయి..)

ఢిల్లీ: మైక్రోసాఫ్ట్ సర్వర్లో సాంకేతిక సమస్య భారత్ సహా ఇతర దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ కారణంగా పలు విమాన సర్వీసులు రద్దు కాగా, మరికొన్ని చోట్ల ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల ఇబ్బందులకు దృష్టిపెట్టుకుని వారికి తగిన ఏర్పాట్లు చేయాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇక, మైక్రోసాఫ్ట్ సర్వర్ సమస్య నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రయాణికుల పట్ల విమానాశ్రయ అధికారులు, విమానయాన సంస్థలు సానుభూతితో వ్యవహరించాలి. విమాన సర్వీసుల ఆలస్యం కారణంగా ప్రయాణికులకు అదనపు సిటింగ్, వాటర్, ఆహారాన్ని అందించండి. ప్రయాణీకుల సురక్షిత ప్రయాణం కోసం టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. ఇలాంటి సమాయాల్లో ప్రయాణీకుల సహకారం కూడా తప్పకుండా అవసరం. టెక్నికల్ సమస్య, విమాన సర్వీసుల రాకపోకలపై ఎలాంటి అప్డేట్ ఉన్నా ప్రయాణీకులకు వెంటనే తెలియజేయాలని ఆదేశించినట్టు తెలిపారు. విమానాశ్రయాల్లో ప్రయాణీకుల అవసరాల కోసం అదనపు సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో అధికారులు టచ్ లోనే ఉన్నారు. వీలైనంత త్వరగా మామూలు పరిస్థితులు నెలకొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# యూపీ ప్రభుత్వంపై మండిపడ్డ ప్రియాంక గాంధీ

(మొదటి పేజి తరువాయి..)




పలు రాష్ట్రాల గుండా ఈ యాత్ర సాగనుంది. ఈ నేపథ్యంలో ఈ యాత్ర సాగే మార్గాల్లో ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోనుంది. అలాగే ఆ మార్గంలో భక్తులు తినే తిను బండారాలకు సంబంధించిన యాత్ర సాగే ప్రాంతంలో హొటళ్లు, తినుబండార శాలలు, బేకరీలు తదితర దుకాణాల వద్ద.. ఆ యా యజమానుల పేర్లు ఖచ్చితంగా ప్రదర్శించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. అందులోభాగంగా హలాల్ ధృవీకరణతో ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోనేందుకు యోగి ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ ఆదేశాలపై ప్రతిపక్షాల నుంచే కాదు.. స్వపక్షంలోని నేతల నుంచి తీవ్ర విమర్శలు అయితే వెల్లువెత్తుతున్నాయి. ఈ సారి జరగనున్న కన్వర్ యాత్ర పెద్ద దుమారం రగిల్చేలా ఉందనే అభిప్రాయం సర్వత్ర వ్యక్తమవుతుంది.

## బీఆర్ఎస్ పాలన రాష్ట్ర రైతాంగానికి
# స్వర్ణయుగం : మేడే రాజీవ్‌సాగర్



హైదరాబాద్ : రైతు రుణమాఫీ పేరుతో రైతుబంధు పథకానికి స్వస్తి పలికేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పాలన రాష్ట్ర రైతాంగానికి సర్ణయుగమని శుక్రవారం విడుదల చేసిన ప్రకనటనలో తెలిపారు. కేసీఆర్ హయాంలో లక్ష కోట్లకుపైగా సంక్షేమం రైతాంగం కోసం ఖర్చు రాష్ట్రం ఖర్చుచేసిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని 69 లక్షల మంది రైతులకు రూ. 72,972 కోట్ల రైతుబంధును, లక్షా 11 వేల రైతు కుటుంబాలకు రూ. 6,488 కోట్ల రైతుబీమా, రెండు విడతల్లో రైతు రుణమాఫీకి రూ. 29,144.61 కోట్లతో సహా ఇత రైతు సంక్షేమపథకాలకు రూ.11.401 కోట్లు ఖర్చుచేసిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కుతుందన్నారు. అయితే రాష్ట్రంలో దాదాపు 40 లక్షల పైచిలుకు రైతులు లక్షలోపు పంట రుణా లు తీసుకుంటే అందులో 11 లక్షల మందికే మాఫీ చేయటం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో లక్ష లోపు రుణమాఫీకి రూ. 19 వేల కోట్లు అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 6098 కోట్ల మాత్రమే మాఫీ చేసిందన్నారు. రైతుబంధుకు డబ్బులు ఇంత వరకు రైతుల ఖాతాల్లో సర్కారు జమచేయలేదన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావును రాజీనామా చేయాలని అడిగే నైతిక హకు కాంగ్రెస్ పార్టీకి లేదని రాజీవ్‌సాగర్ స్పష్టం చేశారు. 6 గ్యారెంటీల్లోని 13 హామీలు, రైతు రుణమాఫీ చేస్తే హరీష్‌రావు సవాల్ విసిరితే స్వీకరించే దమ్ము సీఎం రేవంత్‌రెడ్డికి లేదన్నారు. 7 మాసాలు గడుస్తున్నా ఒక హామీ కూడా సంపూర్ణంగా అమలు చేయలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఒక్క రైతురుణమాఫీనే తీసుకుంటే రూ. 31 వేల కోట్లలో కేవలం రూ. 6 వేల కోట్లు మాత్రమేననే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకుంటే మంచిదన్నారు. ఆగష్టు 15లోపు 6 గ్యారంటీలు అమలు చేసి మిగతా రూ. 25 వేల కోట్ల రుణ మాఫీ చేసి అప్పుడు హరీశ్‌రావును రాజీనామా విషయంపై మాట్లాడాలని ఆయన సవాల్ విసిరారు.

# యూపీ ప్రభుత్వంపై ప్రియాంక మండిపాటు



న్యూఢిల్లీ, జులై 19: కన్వర్ యాత్ర సాగే మార్గంలో హోటల్ యజమానులు, సిబ్బంది పేర్లు తప్పక ప్రదర్శించాలంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఇది మన రాజ్యాంగంపైన, మన ప్రజాస్వామ్యంపైన, మన సంస్కృతిపైన దాడిగా ఆమె అభివర్ణించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. ఈ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని యోగి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఈ ఆదేశాలు జారీ చేసిన ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కులం, మతం, భాష లేదా మరే ఇతర ప్రాతిపదికన వివక్ష చూపబడదంటూ ప్రతీ పౌరుడికి మన రాజ్యాంగం హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ గుర్తు చేశారు. అయితే యూపీ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు మాత్రం సమాజాన్ని కుల, మతాల ఆధారంగా విభజించేలా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. అంతేకాదు.. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఈ ఆదేశాలున్నాయన్నారు.

పిల్లల అల్లరి మాన్పించే క్రమంలో మృత్యు ఒడిలోకి 'తండ్రి'

కన్వర్ యాత్ర ఎప్పుడు ప్రారంభమై.. ఎప్పటితో ముగియనుంది. శివరాత్రి సందర్భంగా శివభక్తులు లేదా కవరియాస్ హరియాణలోని కన్వర్ నుంచి హరిద్వార్ వరకు ఈ యాత్ర చేయనున్నారు. ఆ క్రమంలో ఈ యాత్ర జులై 22న కన్వర్‌లో ప్రారంభమవుతుంది. ఆగస్ట్ 2వ తేదీన హరిద్వార్‌లో ఈ యాత్ర ముగుస్తుంది. పలు రాష్ట్రాల గుండా ఈ యాత్ర సాగనుంది. ఈ నేపథ్యంలో ఈ యాత్ర సాగే మార్గాల్లో ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోనుంది.

విదేశీ పర్యాటకులను వెంబడించిన బాలికలు.. ఎందుకోసమంటే..

అలాగే ఆ మార్గంలో భక్తులు తినే తినుబండారాలకు సంబంధించిన యోగి ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అందులోభాగంగా హలాల్ ధృవీకరణతో ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోనేందుకు యోగి ప్రభుత్వం సన్నద్ధమైంది.

బీజేపీపై మహువా మొయిత్రా వ్యంగ్యాస్త్రాలు

మైక్రోసాఫ్ట్‌లో సాంకేతిక సమస్యలు.. ప్రపంచవ్యాప్తంగా నిలిచిన సేవలు..!

ఈ నేపథ్యంలో యోగి ప్రభుత్వం కన్వర్ యాత్ర సాగే ప్రాంతంలో హొటళ్లు, తినుబండార శాలలు, బేకరీలు తదితర దుకాణాల వద్ద.. ఆ యా యజమానుల పేర్లు ఖచ్చితంగా ప్రదర్శించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఇక యోగా ప్రభుత్వం జారీ చేసిన ఈ ఆదేశాలపై ప్రతిపక్షాల నుంచే కాదు.. స్వపక్షంలోని నేతల నుంచి తీవ్ర విమర్శలు అయితే వెల్లువెత్తుతున్నాయి. ఇంకా చెప్పాలంటే.. యూపీలో ఈ సారి జరగనున్న కన్వర్ యాత్ర పెద్ద దుమారం రగిల్చేలా ఉందనే అభిప్రాయం అయితే వ్యక్తమవుతుంది.

# ఏపీకి భారీ వర్ష సూచన..



బంగాళాఖాతంలో ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఇది రేపు తెల్లవారుజామున వాయువ్య దిశగా పయనించి పూరీ సమీపంలో ఒడిశా తీరం దాటే అవకాశం ఉంది. ఆ తర్వాత వాయుగుండం క్రమంగా బలహీనపడనుంది. ప్రస్తుతం వాయుగుండం పూరీకి 70 కిమీ, గోపాలపురికి 130, కళింగపట్నానికి 240కిమీల దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురవనున్నట్లు ఏపీ వాతావరణ కేంద్రం పేర్కొంది. రాయలసీమలో చెదురుమదురు వర్షాలు పడనున్నట్లు తెలిపింది. ఉత్తరాంధ్రకు భారీ నుంచీ అతిభారీ వర్ష సూచన తేసింది. ఏలూరు, అల్లూరి జిల్లాలలో అత్యధికంగా వర్షాలు పడతాయని రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఎన్టీఆర్, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలు, అమలాపురం, కోనసీమ, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నట్లు వెల్లడించింది.

ఈ నెల 20, 21 తేదీల్లో ప్రపంచ కమ్మ మహాసభలు

రాయలసీమ జిల్లాలలో 40 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుంది భారీ వేగంతో గాలులు వీస్తాయని.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళరాదని హెచ్చరికలు జారీ చేసింది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇప్పటికే అత్యవసర సహాయక చర్యల కోసం 3ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించినట్లు ఏపీ విపత్తుల సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవహిస్తున్న వాగులు,కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.

# ఇంజనీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్ : తెలంగాణలో ఇంజనీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు జరిగింది. వెబ్‌సైట్‌లో విద్యార్థులకు అలాట్‌మెంట్ ఆర్డర్లు అందుబాటులో ఉన్నాయి. 96 వేల మందికి పైగా విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. కన్వీనర్ కోటాలో 72,741 ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. క్యాండిడేట్ లాగిన్ ద్వారా సీటు అలాట్‌మెంట్ ఆర్డర్ కాపీని పొందొచ్చు. లాగిన్ ఐడీ, ఎప్‌సెట్ హాల్ టికెట్ నంబర్, పాస్‌వర్డ్, డేట్ ఆఫ్ బర్త్ ద్వారా ఏ కాలేజీలో సీటు వచ్చిందో తెలుసుకోవచ్చు. సీటు అలాట్‌మెంట్ కోసం ఈ వెబ్‌సైట్ లాగిన్ కావొచ్చు. నిరుడు ఎప్‌సెట్‌లో కన్వీనర్ కోటాలో 83,766 సీట్లు భర్తీచేశారు. ఈ ఏడాది వీటి సంఖ్య 72,741కి పడిపోయింది. కన్వీనర్, మేనేజ్‌మెంట్ నిరుడు 1.10 లక్షల సీట్లు ఉంటే, ఈ ఏడాది 1.01 లక్షల సీట్లకే పరిమితమయ్యాయి. ఇవి ఇప్పట్లో అందుబాటులోకి వస్తాయా? లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 11 వేల సీట్ల విషయం పెండింగ్‌లో ఉండగానే తాజాగా సర్కారు కొత్తగా ఐదు కాలేజీల్లోని కొత్త కోర్సుల్లో 3,365 సీట్లకు అనుమతినిచ్చింది. సీవీఆర్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ), ఐటీ కోర్సులు, స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్, తీగల కృష్ణారెడ్డి కాలేజీలో సీఎస్ఈ(ఏఐఎంఎల్), సీఎస్ఈ డాటా సైన్స్ కోర్సులకు అనుమతినిచ్చింది. వీటితో సీట్ల సంఖ్య 1,01,661కి చేరగా, ఇందులో కన్వీనర్ కోటా 72,741 ఉన్నాయి. సీట్ల తగ్గింపు విషయమై అధికారులను ఆరా తీయగా సీట్ల కన్వర్షన్ కోసం సర్కారు అనుమతి కోరినట్టు తెలిపారు.

# నీతి ఆయోగ్ నివేదికపై కేటీఆర్ హర్షం..



కేసీఆర్ గారి హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిలో పరుగులు పెట్టిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇందుకు తాజాగా నీతి ఆయోగ్ విడుదల చేసిన స స్టెంఎనబల్ డెవలప్‌మెంట్ గోల్స్ లెక్కలే నిదర్శనమని చెప్పారు. పదేళ్ల పాటు తెలంగాణలో పేదరిక నిర్మూలనతో పాటు సుస్థిరమైన అభివృద్ధి కోసం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. తెలంగాణ మోడల్ సాధించిన ఘన విజయాలను కేంద్ర సంస్థలు ఎన్నో సందర్భాల్లో ప్రశంసించిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదరికలో నిర్మూలనలో తెలంగాణ దేశంలో రెండో స్థానంలో ఉందన్న నీతి ఆయోగ్ నివేదిక పై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. 2020-21తో పోలిస్తే 2023-24 లో నాటికి లో 74 స్కోర్‌తో తెలంగాణ ముందుందని చెప్పారు. అంతకుముదు 2020-21 తో పోల్చితే ఐదు పాయింట్లు మెరుగైందన్నారు. చాలా రంగాల్లో తెలంగాణ సాధించిన మార్కులు జాతీయ సగటును మించి ఉండటం గత పదేళ్ల అభివృద్ధికి నిదర్శనమన్నారు. తక్కువ ధరలో క్లీన్ ఎనర్జీని అందించటంలో తెలంగాణ 100/100 మార్కులు తెచ్చుకోవటం విశేషం. స్వచ్ఛమైన తాగునీటిని అందించడంలో 90/100 స్కోర్ చేసింది. అభివృద్ధి, ఆర్థిక వృద్ధిలోనూ 84/100 స్కోరు సాధించటం సంతోషాన్నిచ్చిందన్నారు.

## హసన్‌పర్తి పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ వారికి పంచామృత అభిషేక పూజా మహోత్సవం వేడుకలు





హసన్ పర్తి మండలం జూలై 19 జనం రిపోర్టర్ : హసన్‌పర్తి 66వ డివిజన్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఈరోజు శాఖాంబరి గా అమ్మ వారికి పంచామృత ప్రత్యేక పూజా కార్యక్రమం చేయడం జరిగింది ఆలయ ప్రధాన అర్చకులు గొట్టిముక్కల శ్రీనివాసచారి వేదమంత్రోచారణలతో నిర్వహించారు. ఈ ప్రత్యేక అభిషేక పూజా మహోత్సవం లో స్థానిక డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్,ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు శీలం పృథ్వీరాజ్,మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారపెల్లి రాంచంద్రా రెడ్డి ,భాజపా రైల్వేబోర్డు మెంబర్ మేకల హరిశంకర్,ముదిరాజ్ నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్,నరసింహరాములు, రాము,ఆర్మీ శ్రీను,సురేష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఓ సి పి 3 కార్మికులతో కలిసి భోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ...



రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ : శుక్రవారం ఓసిపి శ్రీ కృషి భవన్ లో రిలేబి కార్మికుల అషడం సంధర్భంగా బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే బోనాలు ఎత్తుకొని కార్మికులతో వాటర్ ట్యాంక్ తెలంగాణ చౌరస్తా నుండి ఒసిపి 3 కృషి భవన్ అమ్మవారి టెంపుల్ కు రావడం జరిగింది. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ. అమ్మవారి కృప ఆశీస్సులు రామగుండం ప్రజలు మరి కార్మికులపై ,ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో ఈ నెల 20, 21 తేదీల్లో కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు.....

### -272 ఎక్స్?టర్నల్ పోస్టులకు 18,665 మంది అప్లై...

### -సింగరేణి సీఎండీ ఎన్.బలరాం నాయక్....




రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ :ఈనెల 20 నుంచి రెండు రోజుల పాటు జరిగే సింగరేణి పరీక్షలకు సంస్థ అన్ని ఏర్పాట్లు రెడీ చేసింది. గత మార్చి ఫస్ట్?న విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనలో భాగంగా మొత్తం 10 కేటగిరీలలో 272 ఎక్స్?టర్నల్ పోస్టుల భర్తీకి మొదటి సారిగా కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు నిర్వ హిస్తున్నది. హైదరాబాద్ కేంద్రంగా ఈ నెల 20, 21వ తేదీల్లో పరీక్షలు నిర్వ హించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరాం నాయక్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పరీక్షలు రాసే 18,665 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేసినట్లు వెల్లడించారు. అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలన్న ఉద్దేశంతో సింగరేణి చరిత్రలో, తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలను(సీబీటీ) నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోటీ పరీక్షల నిర్వహణలో విశేష అనుభవం ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఈడీసీఐఎస్? ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ లో 12 ఎగ్జామ్ సెంటర్లలో ఈ పరీక్షలను నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే మోసగాళ్ల వలలో పడొద్దని, శ్రమను నమ్ముకొని పరీక్షలో విజయం సాధించాలని సూచించారు. ఎవరైనా మాయమాటలు చెప్పి మోసగించాలని చూస్తే విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. అడ్మిట్ కార్డుల డౌన్ లోడ్ లో ఇబ్బందులు తలెత్తినట్లైతే హెల్ప్ డెస్క్ నెం. 08744- 249992 ను సంప్రదించాలని సూచించారు.

## విద్యుత్ సబ్సిడీ, గ్యాస్ సబ్సిడీ అమలయ్యేలా తగు చర్యలు తీసుకోవాలి....

### రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం అందించిన సీపీఎం నాయకులు...



రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ : .కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న 6 గ్యారెంటీల అమలు కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న చాలామంది ప్రజలకు విద్యుత్ సబ్సిడీ, గ్యాస్ సబ్సిడీ అమలుగాని పరిస్థితి ఉంది, దరఖాస్తు చేసుకున్నప్పటికీ సబ్సిడీ వర్తించని ప్రజలకు విద్యుత్తు గ్యాస్ సబ్సిడీ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ,సిపిఎం పార్టీ ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకు కమిషనర్ స్పందిస్తూ ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు కాకపోవడం మూలంగానే, సబ్సిడీ వర్తించడం లేదని, దరఖాస్తు చేసుకొని రసీదులు ఉన్నవారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ రిజిస్టర్ లో పేర్లు నమోదు చేసుకోవాలని, సరి చేస్తామని అన్నారు. అలాగే 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించిన అక్కర్లేదని అన్నారు. నష్ట పోతున్న అర్హులకు వెంటనే విద్యు త్, గ్యాస్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం. రామాచారి, రెండో డివిజన్ కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, సిపిఎం నాయకులు ఎన్. బిక్షపతి, టి రవీందర్, కిషన్ నాయక్, ఉప్పులేటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

## భారీ వర్షాలుకు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

### -రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి. హెచ్. శ్రీ కాంత్...



రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ : భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీ కాంత్ ఒక ప్రకటనలో కోరారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. మిగిలిపోయిన ఆహార పదార్థాలు బయట పడవేయకుండా ఇంటి ముందుకు వచ్చే పారిశుద్ధ్య వాహనానికి అందించాలని కోరారు. ఆహార పదార్థాలు బయట పడవేయడం వల్ల పందులు , కుక్కలు , దోమలు , ఈగలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. ఇంటి ఆవరణతో పాటు పరిసరాల్లో నీళ్ళు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎయిర్ కూలర్లు , టైర్లు , కొబ్బరి చిప్పలలో నిలువ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. కాచి వడబోసి చల్లార్చిన సురక్షిత నీటినే త్రాగాలని కోరారు. జ్వర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యున్నిసంప్రదించాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు . స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కాలువల్లో పూడిక తొలగించి నీళ్ళు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.డివిజన్లలో చెత్త ఎప్పటికప్పుడు తొలగిస్తుండడంతో పాటు బ్లీచింగ్ , స్ప్రే యింగ్ , ఫాగింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. మురుగు నీటి గుంతలు , కుంటల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ మురుగు నీటి కుండీలు శిథిలమైన చోట మరమ్మత్తు చేయించి కొత్త మూతలు అమరుస్తున్నట్లు తెలిపారు. మూతలు లేని మురుగు నీటి కుండీలను గమనిస్తే నగర పాలక సంస్థ కార్యాలయంలో లేదా హెల్ప్ లైన్ ఫోన్ నెం : 9603666444 కు తెలపాలని కోరారు.

# సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలల్లో వన మహోత్సవం మొక్కల పంపిణీ కార్యక్రమం

### ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ





హసన్ పర్తి మండలం జూలై 19 జనం రిపోర్టర్ : 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో ని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల యందు వనమహోత్సవం మొక్కల పంపిణీ కార్యక్రమము పాఠశాల నేషనల్ గ్రీన్ కార్ద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ జిల్లా వన సంరక్షణ అధికారి కే. పురుషోత్తం మరియు 66వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ గురుమూర్తి శివకుమార్ ప్రత్యేక అతిథులుగా పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ పరుశురాములు హాజరైనారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు కే.పురుషోత్తం మాట్లాడుతూ 33% వనాలు ఉండాలని కానీ ప్రస్తుతము 23 శాతమే ఉన్నాయని మనకు గాలి నీరు ఆహారము చెట్లనుండి లభిస్తాయని మనం నిత్యజీవితంలో వాడే వస్తువులన్నీ కూడా వనాల నుండి సేకరించడం జరుగుతుందని లక్క జిగురు బంక తేనె పండ్లు పూలు కలప అనేక రకాల ఔషధములు లభిస్తాయని కాబట్టి చెట్లను నాటి సంరక్షించాలని విద్యార్థులుగా మీ భావి జీవితము సుఖ సంతోషాలతో గడపాలంటే చెట్లను నాటాలని



పుట్టినరోజులు పండుగలు పర్వదినములు విశేషమైన రోజులలో తీపి జ్ఞాపకాలుగా చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలియజేసినారు.కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ చెట్లు మన జీవితంలో అంతర్భాగమని మనకు జన్మనిచ్చిన మాతృమూర్తికి మించిన దైవం లేదు కాబట్టి అమ్మ పేరుతో చెట్టును నాటి అమ్మ మనకు ఎంత ప్రేమతో మన ఎదుగుదలకు తోడ్పడిందో అలాగే అమ్మ పేరుతో పెట్టిన చెట్టును ప్రేమాస్పదంగా పెంచి ఆ జ్ఞాపకాలను పదులపరుచుకోవాలని విద్యార్థులుగా మీరు మన దేశ సౌభాగ్యానికి చెట్లను పెంచాలని బోధించారు. పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల లో గత 30 సంవత్సరాలుగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులచే మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతను అప్పగించడం చాలా సంతోషించేదగ్గ విషయమని ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ప్రిన్సిపాల్ ని కోరుతున్నానని తెలిపినారు. ఐక్యవేదిక జాయింట్ సెక్రెటరీ పరుశు రామ్ మాట్లాడుతూ చెట్లను నాటడం నిత్య జీవితంలో భాగం కావాలని విద్యార్థులుగా మీకు కొన్ని హక్కులు ఉన్నాయని వాటిని సంరక్షించుకుంటూ బాధ్యతగా మెలగాలని తెలిపినారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోటి శాంతారాం కర్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వటమహోత్సవ కార్యక్రమంలో భాగంగా 30 వేల మొక్కలు హసన్పర్తి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు భాగస్వామ్యంతో నాటించి వాటిని సౌరక్షించడం జరిగినదని అవి నేడు వృక్షాలుగా ఎదిగి పూలు పండ్లు చెట్లను ఇస్తున్నాయని తెలిపినారు హరితహారం కార్యక్రమం కింద 30 సంవత్సరములుగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలకు జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో సుమారు 60 వేల అవార్డులు రివార్డులు సాధించడం జరిగినదని ఆరుసార్లు పర్యావరణ మిత్ర అవార్డు జాతీయస్థాయిలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ యందు మరియు ఐదుగురు కేంద్ర మంత్రులు ఇద్దరు ముఖ్యమంత్రులు ఇద్దరు గవర్నర్లు రాష్ట్ర మంత్రులు చే అవార్డులు స్వీకరించిన భారతదేశంలోని ఏకైక పాఠశాల మన సుజాత విద్యానికేతన్ పాఠశాల ఇకముందు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను చదువు ఒక్కటే కాకుండా సమాజంలో బాధ్యత గల భావిభారత పౌరులుగా వారిని తీర్చిదిద్ది వారి ఉన్నతికి తోడ్పడుతామని తెలిపినారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జూపాక నాగరాజు,అచ్యుత్ రెడ్డి, అరుణ,సిహెచ్ సంధ్య,సిహెచ్ సుచిత్ర,రాధాకుమారి,ప్రవళిక సుధారాణి, దేవిక,సబిహా బేగం, గీత, సరిత, ఎస్ సంధ్య, మొదలగు వారు పాల్గొన్నారు అనంతరం పాఠశాల ఆవరణలో ముఖ్య అతిథులచే చెట్లు నాటించడం జరిగినది. విద్యార్థులకు చెట్ల పంపిణీ చేయడం జరిగినది హరితహారం చెట్ల పెంపకంలో ఆదర్శంగా సుజాత విద్యానికేతన్ పాఠశాల వన మహోత్సవం- హరిత ప్రతినభూమింది 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల.గత 21 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఎన్జీసీ ఆధ్వర్యంలో 30 వేల మొక్కలు నాటి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రతి ఇంటిలో మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకు అప్పగించింది.ఆ మొక్కలు పెరిగి పెద్దవై పచ్చదనాన్ని పంచుతూ పర్యావరణహితంగా మారాయి. ఇందుకు జిల్లా ,రాష్ట్ర,జాతీయస్థాయిలో అనేక పర్యావరణ మిత్ర అవార్డులు సొంతం చేసుకున్న భారతదేశంలోనే ఏకైక పాఠశాల గా నిలిచింది. 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యాజమాన్యం వనమహోత్సవము హరిత కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించి మండల, జిల్లా ,రాష్ట్ర, జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలిచింది .2013 సంవత్సరం నుండి పర్యావరణం పై పలు కార్యక్రమాలు నిర్వహించి 21 సంవత్సరాలుగా సమాజ హితమే తమ క్షేమంగా స్వలాభాపేక్ష లేకుండా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఏకైక పాఠశాల సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల. గత 21 సంవత్సరాలుగా సుమారు 30 వేల మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యతను కూడా తీసుకుని వీటి రక్షణ కొరకు నీటి కాలుష్యాన్ని తగ్గించుటకు మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థుల చేయించి 30 వేల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. కాలుష్య రహిత దీపావళి నిర్వహించుటకు ప్రతి సంవత్సరము అవగాహన ర్యాలీలతో పాటు కరపత్రాలతో ప్రజలలో చైతన్యం నింపుతూ గాలి కాలుష్యాన్ని శబ్ద కాలుష్యాన్ని తగ్గించడం తరిగిపోతున్న ఇంధన వనరులను పరిరక్షించడానికి ఇంధన పొదుపు వారోత్సవాలను గృహ వినియోగదారులు ,వాహన వినియోగదారులకు, ఇంధన పొదుపు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ తెలిపారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ భూసారాన్ని పెంపొందించుటకు వ్యవసాయదారులకు భూసార పరిరక్షణకై సేంద్రియ ఎరువుల తయారీ విధానం వాడకం ద్వారా కలిగే లాభాలను రైతు మిత్ర క్లబ్బుల సహకారంతో సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. దత్తత గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా హసన్పర్తి మండలంలోని మునిపల్లి, పెంబర్తి ,గుంటూరు పల్లి, ఎల్లాపూర్ గ్రామాలను దత్తత తీసుకుని గ్రామస్తులు ప్రజాప్రతినిధుల సహకారంతో పై నాలుగు గ్రామాలలో సుమారు రెండువేల మొక్కలను నాటి పరిరక్షించడం జరిగినది. స్థానిక పద్మశాలి కాలనీ యందు కూడా మొక్కలను నాటి సంరక్షించడం జరిగినది. అంతేకాకుండా హైదరాబాదులో అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సహకారంతో పారిశుద్ధ్యం మరుగుదొడ్ల నీటి పంపుల నిర్వహణపై సర్వే నిర్వహించినట్లు తెలిపినారు. దళిత వాడలో సామూహిక మరుగు దొడ్ల ఏర్పాటుకు నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ జి కిషన్ గారికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు వనమ హోత్సవము హరిత కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులను భాగస్వామ్యం చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచి సుమారు 30 వేల మొక్కలను నాటించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు నందిస్తున్న సుజాత విద్యా నికేతన్ పాఠశాలకు వరుస అవార్డులతో పలువురి మన్ననలు పొందుతున్నది జాతీయస్థాయి పర్యావరణ మిత్ర అవార్డులను సాధించినది. 2011 సంవత్సరంలో మాజీ రాష్ట్రపతి శ్రీ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి చేతులమీదుగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం హైదరాబాదులో పర్యావరణ మిత్ర అవార్డు. 2012 సంవత్సరంలో హైదరాబాదులోని సర్వ శిక్ష అభియాన్ భవనంలో పర్యావరణ మిత్ర ప్లస్ మరియు పర్యావరణ మిత్ర ప్లస్ ప్లస్ అవార్డులు. 2013- 14, 2014 -15 సంవత్సరములలో విప్రో సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎర్త్ 2014 అవార్డును అప్పటి తెలంగాణ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చేతుల మీదుగా అందుకోవడం జరిగినది. 2017 సంవత్సరంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రాజెక్టుల్లో ఉత్తమ పాఠశాలగా ఎంపికై పర్యావరణ మిత్ర పురస్కారమును అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ చేతుల మీదుగా అందుకున్నారు. వరుసగా 2011 నుండి 2016 సంవత్సరం వరకు జాతీయస్థాయిలో ఆరు సార్లు పర్యావరణ మిత్ర అవార్డును అందుకున్న భారత దేశంలోనే ఏకైక పాఠశాలగా సుజాత విద్యానికేతన్ పాఠశాల ఎంతో గుర్తింపు పొందినది. పర్యావరణ హితానికి ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన జల సంరక్షణ కార్యక్రమాలు సేవ్ వాటర్- సేవ్ ఎర్త్, నో ప్లాస్టిక్ -నో పొల్యూషన్ మొదలగు అనేక కార్యక్రమాలు పాఠశాల నేషనల్ గ్రీన్ కార్( ఎన్జిసి) ఆధ్వర్యంలో ర్యాలీలు కరపత్రములు సదస్సుల ద్వారా విద్యార్థులను, గ్రామస్తులను చైతన్యపరచడం జరిగినది. అంతేకాకుండా పాఠశాల నిర్వహిస్తున్న






పర్యావరణహిత కార్యక్రమాలను ప్రశంసిస్తూ అప్పటి గవర్నర్ శ్రీమతి తమిళి సాయి సౌందర్య రాజన్ తమ కార్యాలయానికి పిలిపించుకుని అభినందించడం జరిగినది ఐదుగురు కేంద్రమంత్రులు, ఇద్దరు ముఖ్యమంత్రులు ,ఇద్దరు గవర్నర్లచే ప్రశంసలు అందుకున్న ఏకైక పాఠశాల మన సుజాత విద్యానికేతన్ పాఠశాల. మొత్తంగా సుమారు 60 వేల బహుమతులు అందుకుని భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిచినది . ఈ సంవత్సరము ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఎన్జిసి ఆధ్వర్యంలో సుమారు 500 మొక్కలను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు భాగస్వాములై గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల ఇండ్లలో నాటించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతారామ్ కర్ణ తెలిపినారు

---

## మంచిర్యాల జిల్లాలో గంజాయి రవాణా, అమ్మకం కేసులలో ఉన్న వారికీ కౌన్సిలింగ్....

### -తమ నేర ప్రవృత్తిని మార్చుకోక పోతే ఎంతటి వారైనా ఉపేక్షించే లేదు,పీడీ యాక్ట్ తప్పదు.....

### -డీసీపీ ఎ.భాస్కర్...



రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ : యం.శ్రీనివాస్ కమిషనర్ ఆఫ్ పోలీస్, రామగుండం ఆదేశాల ప్రకారము ఎగ్గడి భాస్కర్ డి.సి.పి మంచిర్యాల ,మంచిర్యాల జిల్లా లో గత మూడు సంవత్సరాల నుండి గంజాయి అక్రమ రవాణా,అమ్మకం చేసినటువంటి వ్యక్తులను శుక్రవారం మంచిర్యాల డి.సి.పి కార్యాలయము కి పిలిపించి, వారి కుటుంబ సభ్యుల సమక్షములో కౌన్సిలింగ్ నిర్వహించి, ఇక ముందు ఇలాంటి నేరాలు చేయకూడదని హెచ్చరించడం జరిగినది, ఇట్టి వ్యక్తులపై హిస్టరీ షీట్ నమోదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలలో భాగంగా, ఉన్నత అధికారుల





ఆదేశాల మేరకు, గంజాయి కేసులలో ఉన్నటువంటి నేరస్తులపై నిరంతర నిఘా ఉంచి, మంచిర్యాల జిల్లా పరిధిలో గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ,ప్రత్యేక నిఘాతో పాటు గతంలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో ఉన్న నేరస్థుల కదలికలను గమనిస్తూ, ప్రత్యేక బృందం ఎప్పుడు ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా తిరిగి తమ నేర ప్రవృత్తిని మార్చుకోక మరల ఇలాంటి నేరాలు చేసినచో వారి పై నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం, అక్రమ రవాణాను నిరోధించడం నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ పి.డి.యాక్టు కేసు నమోదు చేసి, జైలుకు పంపడం జరుగుతుంది. సాధారణ పి.డి.యాక్టు లో ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుంది, కానీనార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ పి.డి.యాక్టు లో రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. మంచిర్యాల జోన్ పరిధిలో గంజాయి రవాణా, అమ్మకాలు వినియోగం జరుగకుండా చూడాలని అధికారులను డీసీపీ ఆదేశించడం జరిగినది. ఇట్టి కార్యక్రమము లో మంచిర్యాల, బెల్లపల్లి ఎసిపి లు శ్రీ ఆర్. ప్రకాష్, ఎ.రవికుమార్, సీఐలు యస్.ఐ.లు పాల్గొన్నారు.

### గ్రామం జయగిరిలో కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ

## రైతులతో రుణమాఫీ సంబరాలు

### అధ్యక్షులు రామంచ ప్రభాకర్



హసన్ పర్తి మండలం జూలై 19 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండలంలోని గ్రామం జయగిరిలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులతో కలిసి సంబరాలు చేసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీని నేడు రైతులకు అందించబోతున్న సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు అందరూ కలిసి జయగిరి గ్రామంలో సంబరాలు జరుపుకునేందుకు అందరూ కలిసి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం గ్రామ అధ్యక్షులు రామంచ ప్రభాకర్ మాట్లాడుతూ నాడు ఎలక్షన్ మేనిఫెస్టోలో రైతులకు 2లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఖాతలలో మొదటి విడతగా ఒక లక్ష రూపాయలను రైతుల ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతాంగం ఈరోజు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు అందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సంఘాలు అందరు ఆనందంతో పెద్దఎత్తున హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రైతు లందరితో ప్రజా ప్రతినిధులందరం కలిసి సంబరాలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు అలాగే నీళ్లు, నిధులు, నియామకాలు గూర్చి ఏర్పడిన తెలంగాణ ను మాజీ సీఎం కెసిఆర్ బంగారు తెలంగాణ అంటూ కల్లబొల్లి వాగ్దానాలతో రైతులను, రైతుకులీలను, నిరుద్యోగులను,అధికారులను, అందరిని మోసము చేసి 10సంవత్సరాలు గడిచిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయినారు మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని లో బడ్జెట్ లోనికి,నెట్టేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కే దక్కుతుందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీమేరకు 1వ తేది నాడే అధికారులకు జీతాలు, నిరుద్యోగులకు డీఎస్సీ, అధికారులకు ట్రాన్సఫర్, ఇవ్వటం జరుగుతుందనిఎవరైనా కాంగ్రెస్ ఏమి చేసింది అనేవారికి 6 నుంచి 7 నెలలు కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతూనే ఉందని,బిఆర్ఎస్, బిజెపిలు, ఇద్దరు ఒక్కటే అని ఎప్పటికైనా ప్రజలు గమనించాలని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రేణు కుంట్ల అశోక్, పల్లె దయాకర్,జనగాని సంతోష్ గౌడ్,తోపేల రమేష్, పిట్టల రామస్వామి,బొజ్జ రాజ్ కుమార్,బొజ్జ కుమారస్వామి, పంజాల పరమేశ్వర్ గౌడ్, పోగుల రాజ్ కుమార్,ఏలిమీ కుమార్,గీకురు గట్టు స్వామి, ఆలేటి కుమార్ స్వామి,పిట్టల రాజ్ కుమార్,రేనుకుంట్ల పోలు,రేణుకుంట్ల సారయ్య,రేణుకుంట్ల పరశు రాములు,రైతులు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు

## వినియోగంలోకి రాని ప్రభుత్వాసుపత్రి అదనపు గదులు

### దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వలేనట్టుంది



ఏలేశ్వరం, జూలై 19 జనం రిపోర్టర్ : ఏలేశ్వరం.పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత ప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయలతో అదనపు గదుల నిర్మాణం జరిగింది. అప్పటి ప్రతిపాదు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ గత ఏడాది అట్టహాసంగా ప్రారంభించారు. అదనపు గదులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్నా ఇంకా వాటిని వినియోగంలోకి ఎందుకు తీసుకు రాలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదే విషయమై కొంతమంది విలేకరులు హాస్పటల్ సూపర్డెంట్ జి శైలజని హాస్పిటల్ కి వెళ్లి వివరణ అడగగా మొత్తం పని అంతా పూర్తయిందని ఇంకా వాటర్ ట్యాంకులు వేస్తే అవి వినియోగంలోకి తీసుకొని రావచ్చని,కాంట్రాక్టర్ భాస్కర్ కు ఎన్ని సార్లు చెప్పిన సరిగ్గా స్పందించడం లేదని, ఆస్పత్రిలో సోమవారం,బుధవారం, గురువారం వారాలలో సుమారు 400 ఓపి ఉంటుందని మిగతా రోజుల్లో కూడా సుమారు ఓపి 200 వరకు ఉంటుందని నెలలో సుమారు 70 వరకు ఆపరేషన్లు జరుగుతున్నవని ఆమె అన్నారు. అంతేకాకుండా కాంట్రాక్టర్ భాస్కర్ ను హాస్పిటల్స్ సూపర్డెంట్ ఫోన్ ద్వారా వివరణ అడగగా త్వరలోనే పనిని పూర్తి చేస్తామని కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. ఏజెన్సీ ముక ద్వారమైన ఏలేశ్వరం ప్రభుత్వ హాస్పిటల్లో పలు గ్రామాల నుంచి రోగులు వచ్చి ఇక్కడ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటారు. ఇక్కడ ఆస్పత్రి పరిస్థితి ఎలా ఉందంటే "దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వలేనట్టుంది". అన్ని కోట్ల రూపాయలతో వెచ్చించి అదనపు గదులు నిర్మాణము డాక్టర్లు గదులు నిర్మాణము చేపట్టి వినియోగంలోకి రాకపోవడంతో,అది వర్షాకాలం కావడంతో అనేకమంది సీజనల్ వ్యాధులు,టైఫాయిడ్, మలేరియా,డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు ప్రభలుతుండడంతో అక్కడ ఉండి వైద్యం చేసుకునే రోగులకు చాలి చాలని గదులతో తీవ్ర ఇబ్బంది ఎదురవుతుంది.




## సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు .

-వానలు, వరదలతో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .

-రాబోవు వరదలు దృష్ట్యా వృద్ధులు ,గర్భిణీలు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : కందుకూరి స్వర్ణ ఉప సర్పంచ్.



ఎటపాక జూలై 19 జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం గన్నవరం గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి , దీంతో వర్షం పడితే చాలు మురుగు నీరు రహదారుల మీదకు పొంగి పొర్లుతుండటంతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించిన ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ , సర్పంచ్ గడ్డం భద్రమ్మ , ఎంపీటీసీ కంటే రాజు ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టారు .డ్రైనేజీల్లో పేరుకుపోయిన మట్టి చెత్తా చెదారాన్ని తొలగించి నిలిచిన నీరు బయటకు పోయే విధంగా కాలువలు తీశారు . ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ..గన్నవరం గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులను విధిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం కావున డ్రైనేజీలు మురికి నీరు నిలవ ఉండేచోట, రహదారికి ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ వెదజల్లే కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని , ఖాళీ డబ్బాలు , తాగి పడేసిన కొబ్బరి బొండాలు, వాడిపడేసిన టైర్లు ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలన్నారు, మలేరియా,డయేరియా, డెంగ్యూ , వైరస్ జ్వరాలు పట్ల అవగాహన కలిగి తగు జాగ్రత్త తీసుకోవాలి అన్నారు. వరదల సమయం కాబట్టి వృద్ధులు,గర్భిణీలు, బాలింతలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రామస్తులు నిత్యవసరాలు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఇదివరకు గోదావరి వరదల దిగ్బంధంలో చుట్టుపక్క గ్రామ ప్రజలకు ఉన్న ఏకైక మార్గంలో అత్యవసర పరిస్థితుల్లో లక్ష్మీపురంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళటానికి గాని లేదా భద్రాచలం వెళ్ళుటకు చింతలచెరువు రహదారి వీలుండేది ఇప్పుడు కొత్త రహదారి పనులు పూర్తికాలేదు కావున గ్రామ ప్రజలు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు

## నివాస ప్రదేశాలలో నీటి నిల్వలపై నిత్యం అప్రమత్తంగా ఉండండి ఏ.పి.ఎం.




ఆమదాలవలస. జూలై 19 జనం రిపోర్టర్ : ఈమధ్య వర్షాకాలంలో కురుస్తున్న వానల వల్ల మన నివాస ప్రదేశాలలో గల నీటి నిల్వల పై నిత్యం అప్రమత్తంగా ఉండాలని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. శుక్రవారం స్థానిక కొర్లకోట పంచాయతీలో పంచాయితీ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో శానిటేషన్ స్పెషల్ ఆఫీసర్ గా పాల్గొని మాట్లాడారు. ఈ వర్షాకాలంలో మన ఇంటి ఆవరణలో ముఖ్యంగా నీడ ప్రదేశాలలో నీటి నిల్వలు ఉంటే అందులో లార్వా ఏర్పడి దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. దోమలు చిన్నవే అయినా అవి కుట్టడం వల్ల మనుషులు ప్రాణాపాయ స్థితికి పోయే రోగాలు అయిన డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్ ,డయేరియా తదితర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబంలో మహిళలకు అవగాహన కల్పించడం తో పాటు ఆచరించేటట్లు చేయడం వల్ల ఈ సమస్యలను అధిగమించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నేడు ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు క్రియాశీలక వాలంటీర్లచే 4వ విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభ్యత్వ నమోదు ద్వారా పార్టీ కోసం శ్రమించే జనసైనికుల కుటుంబాలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉండేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్య క్రమం లో జన సేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఇసుకలపేట డీలర్ మృతి...




ఆమదాలవలస మండలం జూలై 19 జనం రిపోర్టర్ : పరిధి తొగరాం పంచాయతీ పరిధి ఇసుకల పేట గ్రామం రేషన్ షాప్ డీలర్ గురుగుబెల్లి వెంకటనారాయణ (దుబాయ్ నాయుడు) (38) శుక్రవారం మృతి చెందారు. రెండు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించారు ఇంతలో గుండెపోటు రావడంతో ఆరోగ్యం క్షీణించింది. అత్యవసర వైద్య సేవలు అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య శ్రీలక్ష్మి, కుమారుడు హరి నారాయణ (ఇంటర్) కుమార్తె రిషిత (పదో తరగతి)ఉన్నారు. డీలర్ గా ఉంటూ మొబైల్ రేషన్ వాహనాన్ని కొత్తవలస తొగరాం కలివరం గ్రామాల్లో డీలర్ల ద్వారా రేషన్ అందించేవాడు. ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండే వెంకటనారాయణ మృతి చెందడం పై చుట్టుపక్క గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# పామ్ ఆయిల్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి...

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ..

-పెద్దపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు 10 వేల ఎకరాలకు విస్తరించాలి...

-ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలపై ప్రజా ప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేయాలి...




రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ : కొలనూరులోని పీ.హెచ్.సీ, ఓదెల- కొలనూరు రోడ్డు ప్రారంభించి,కాల్వ శ్రీరాంపూర్ లోని పెద్దరాతుపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు ,దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారులు వేణు గోపాల్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పెద్దపల్లి జిల్లాలో పర్యటించి, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఓదెల మండలం కొలనూరు గ్రామం చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 13 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపల్లి నుంచి ఓదెల వయా కొత్తపల్లి, కొలనూరు వరకు వెళ్ళే రోడ్డును, కోటి 56 లక్షల వ్యయంతో నిర్మించిన కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రులు, అక్కడ తిరుమల ఆయిల్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే 170 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రుల బృందం శంకుస్థాపన చేసి, అనంతరం కాల్వ శ్రీరాంపూర్ రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఆయిల్ పామ్ సాగు అంతర్ పంటల సాగు, వాటితో వచ్చే ఆదాయం వంటి పలు అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రైతు గత సంవత్సరం నుంచి 8 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నామని, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర రైతాంగం తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.నీటి పారుదల, విద్యుత్ రంగం, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేయాలనే సంకల్పంతో రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి లక్ష రూపాయల వరకు రుణం ఉన్న రైతుల ఖాతాలలో మాఫీ సొమ్ము జమ చేశామని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ఇప్పటి వరకు 2500 ఎకరాల వరకు మాత్రమే జరిగిందని , ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ విస్తీర్ణం 10 వేల ఎకరాలకు పెరగాలని, ఆసక్తి గల రైతులందరిని ఆయిల్ పామ్ దిశగా మళ్ళించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, రైతులు పొద్దు తిరుగుడు అంతర్ పంట క్రింద వేస్తే ఇదే కంపెనీ మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారుల సూచనలు రైతులు పాటించాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న భూమి లోనే ఎక్కువ పంటలు పండించాలని, రైతులు పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని ఆయన సూచించారు. మనకు అవసరమైన అన్ని రకాల నేలలు వాతావరణం, వనరులు అందుబాటులో ఉన్నాయని వీటిని వినియోగించుకోవాలని అన్నారు. మన దేశానికి ఆయిల్ పామ్ 100 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని, కానీ మన దగ్గర ప్రస్తుతం కేవలం 3 లక్షల 96 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే పండుతుందని, మిగిలినవి ఇండోనేషియా, మలేషియా వంటి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా పామ్ ఆయిల్ పండిస్తున్నది తెలుగు రాష్ట్రాలు మాత్రమేనని, ప్రతి ఎకరానికి మూడు , నాలుగు సంవత్సరాల సమయానికి పామ్ ఆయిల్ రైతుకు 51 వేల వరకు సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు, మందులకు, డ్రిప్ ఏర్పాటుకు సైతం సబ్సిడీ అందజేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలు వినియోగించుకుని ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని మంత్రి సూచించారు. తుఫాన్, కరువు వల్ల పామ్ ఆయిల్ పంటకు ఇబ్బంది లేదని, ఈ పంటకు కోతుల బెడద ఉండదని, అధికంగా కూలీలు అవసరం లేదని అన్నారు. ప్రజా ప్రతినిధులు విస్తృతంగా పర్యటిస్తూ పామ్ ఆయిల్ పంట సాగు అధికంగా జరిగేలా చూడాలని మంత్రి కోరారు. భూమి ఉన్న ప్రజా ప్రతినిధులు అంతా తప్పనిసరిగా పామాయిల్ పంట సాగు చేయాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్క రైతు అవకాశం ఉన్న మేర ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు ఎకరానికి ఖర్చులు పోగా లక్ష వరకు ఆదాయం వస్తుందని, దీనికి కోతుల బెడద ఉండదని, రైతుల వద్ద నుంచి ఆయిల్ పామ్ కొనుగోలు చేసేందుకు తిరుమల ఆయిల్ కెమికల్స్ కంపెనీ ద్వారా ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం మనకు అవసరం ఉన్న తినే ఆయిల్ ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, దీనిని తగ్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ పనిచేస్తుందని , మన పెద్దపల్లి జిల్లాలో సైతం 45 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంటల సాగు జరగాలని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా ఆర్టీసీ సంస్థ బలోపేతం అవుతుందని, స్థానిక శాసన సభ్యుల డిమాండ్ మేరకు, పెద్దపల్లిలో నూతన బస్సు డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, క్రమ శిక్షణతో ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తీసుకుని వస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు విస్తరణ వంటి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నిన్న లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో లక్ష రూపాయల వరకు రుణం ఉన్న దాదాపు 30 వేల మంది రైతులకు 150 కోట్లు మాఫీ చేశామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల రైతు ఆదాయ వనరులు పెరుగుతాయని అన్నారు. రైతులు పండించిన పామ్ ఆయిల్ కొనుగోలు చేసి ఆయిల్ తయారు చేసేందుకు వీలుగా 24 ఎకరాల స్థలంలో 170 కోట్ల పెట్టుబడితో పా ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, దీని ద్వారా నేరుగా 200 మంది స్థానిక యువతకు ప్రత్యక్షంగా, 500 మంది యువతకు పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు. వరి పంటకు సంబంధించి కూడా విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, 100 కోట్ల పెట్టుబడితో ప్రతి రోజు 300 టన్నుల ఆయిల్ తయారీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు శాశ్వతంగా సాగునీటి కష్టాలు తీర్చేందుకు పత్తి పాక రిజర్వాయర్ ఏర్పాటుకు సర్వే పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చని అన్నారు. రైతు ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం ఆర్జించవచ్చని, తాను కూడా పామ్ ఆయిల్ పంట సాగు చేయడం జరుగుతుందని, రైతులంతా ముందుకు వచ్చి పామ్ ఆయిల్ సాగు చేయాలని అన్నారు. ఎస్సారెస్పీ డి83, డీ86 చివరి ఆయకట్టు సాగు నీరు సమస్య పరిష్కారం కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని కోరగా వారు సానుకూలంగా స్పందించి బస్సు డిపో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.పొన్నం ప్రభాకర్ కి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు టి.భాను ప్రసాద్ రావు, హరికర వేణుగోపాల్ ,రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, అదనపు కలెక్టర్ లు జే .అరుణ శ్రీ , జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతన , రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, ఎం అర్ ఒ ,పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ సీఈఓ కేశవ్ కళ్యాణ్ కర్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్స్ తొలగింపు పై సింగరేణి వైఖరి దుర్మార్గం...

-హైకోర్టు ఆదేశాలు అమలుపరచాలి ...

-న్యాయం కోరుతూ క్వార్టర్స్ బాధితుల పోరాటం...

-నాయబ్ తహసీల్దార్ కు వినతి పత్రం...

-పోరాటపక్ష బాధ్యులు తోట వేణు....



రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ : గోదావరిఖనిలోని లక్ష్మీ నగర్ ను ఆనుకొని ఉన్న సింగరేణి క్వార్టర్ల తొలగింపు ,అంశం రోజు రోజుకు కొత్త మలుపులు తిరుగుతుంది. ఒకవైపు సింగరేణి ఖాళీగా ఉన్న కోట్లను కూల్చుతుంటే, మరోవైపు క్వాటర్ల కూల్చివేతను వ్యతిరేకిస్తున్న సింగరేణి కార్మికులు తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ క్రమంలో సింగరేణి వారి క్వాటర్ల విద్యుత్ సౌకర్యాన్ని నిలిపివేసింది, దీనిపై కార్మికులు హైకోర్టులో రిట్ పిటిషన్ 18696 దాఖలు చేశారు. ఇరువైపు వాదనలను విన్న హైకోర్టు ఇద్దరి మధ్య పర్యవేక్షకునిగా రామగుండం తాసిల్దార్ ను సుమోటోగా నియమించింది. ఈ క్రమంలో సింగరేణి గురువారం నాడు నిర్వహించిన క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు కార్మికులు,హాజరై తమకు క్వార్టర్ల సమాచారం లేదని బహిష్కరించారు.మరల సింగరేణి తుది క్వార్టర్ల కౌన్సిలింగును సోమవారం నాటికి వాయిదా వేసింది. శుక్రవారం నాడు తొలగింపు క్వార్టర్స్ బాధితులు హైకోర్టు ఆదేశాల ప్రకారం పర్యవేక్షకుడిగా నియమింపబడిన రామగుండం తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. హైకోర్టు రిట్ పిటీషన్ లో సింగరేణి అడ్వకేట్స్ ప్రతిపాదించిన 26 మందికి 63 రెడీ క్వార్టర్స్ సిద్ధంగా ఉన్నాయని పేర్కొనబడిన లిస్టును, సోమవారం నాడు జరిగే కౌన్సిలింగ్ కోసం తమకు ఇప్పించాలని, పర్యవేక్షకునిగా ఉన్న రామగుండం తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో నాయబ్ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.సింగరేణి నిరంకుశత్వంపై కార్మికులు హైకోర్టులోనే న్యాయపోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కాగా ఈ కేసు ఈనెల 30వ. తేదీకి వాయిదా పడ్డ విషయం తెలిసిందే, అనంతరం సింగరేణి ఆర్జీ-1 జిఎం ఆఫీస్ లో సైతం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోరాట క్వార్టర్స్ పోరాటపక్ష బాధ్యులు తోట వేణు, నర్సింహ రాజు, రామకృష్ణ, శ్రీనివాస్, రామస్వామి, వెంకటేష్, సమ్మయ్య, రమేష్, దేవ వెంకటేష్, సతీష్, శంకర్, భాస్కర్, జర్సన్ రాజు, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో మృతుల కుటుంబాలకు పరామర్శ

-పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.





జూలపల్లి, జూలై 19 జనం రిపోర్టర్ : జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఒల్లాజి రాజమ్మ మరియు చీకట్ల బూదమ్మ ఇటీవలే అనారోగ్య కారణాల చేత మృతి చెందగా విషయం తెలుసుకున్న రఘువీర్ సింగ్ వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, నేనున్న స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఒక్కొక్కరి కుటుంబానికి యాభై కిలోల చొప్పున క్వింటల్ బియ్యాన్ని అందించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు లోక రవీందర్ రెడ్డి, పొలగాని సతీష్, ఎండి అంకూస్,ఎండి తాజోద్దీన్, చింతమల్ల వీరయ్య, కొప్పుల శ్రీధర్, సూర ప్రభుదాస్, పాతకుల లచ్చయ్య, ఆసిఫ్, అబ్బుమియా, మల్లెత్తుల రమేష్, ఒల్లాజి స్వామి, మహేందర్, రమేష్, శంకరయ్య, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు కొట్టుకుపోవడంతో తక్షణమే మరమ్మత్తులు చేపట్టిన

-రాజు ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్...



రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ : తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలగకుండా రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టిన రాజు ఠాగూర్ సతీమణి మనలి ఠాగూర్. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని వాగు పై నుండి వేస్తున్న వంతెన పక్కన తాత్కాలికంగా నిర్మించిన బడిన రోడ్డుపై రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి, వరద నీరు ఎక్కువగా రావడం వలన రోడ్డు పై నుండి వరద ప్రవహించడంతో బ్రాహ్మణపల్లి గ్రామం మీదుగా ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడడం జరిగింది. దీనిని తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు స్పందించి, వారి సతీమణి మనాలి ఠాగూర్ ని సంఘటన స్థలానికి పంపించడం జరిగింది. సంఘటన



స్థలాన్ని పరిశీలించిన మనాలి ఠాగూర్ దగ్గర ఉండి తక్షణమే రోడ్డుపైకి నీటి ప్రవాహం రాకుండా మట్టి, కంకర వేయించి ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలవకుండా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే అంతర్గాం తాసిల్దార్ పనకంటి రామ్ మోహన్ రావు, మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, గ్రామ కార్యదర్శి గీతావాణి, రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ ఎగ్గ టి శ్రీధర్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా దగ్గర ఉండి మరమ్మత్తులు త్వరగా పూర్తిచేసి, ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్, అంతర్గాం తాసిల్దార్ పనకంటి రామ్ మోహన్ రావు, అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, అంతర్గాం రెవెన్యూ ఆర్ ఐ ఎగ్గ టి శ్రీధర్, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల అధికార ప్రతినిధి మద్ది తిరుపతి గౌడ్, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ కొల్లూరి సత్య-సతీష్, మాజీ సర్పంచులు మద్ది వెంకటేష్ గౌడ్,



గుంట లక్ష్మణ్, ఉప్పులేటి నరసయ్య, బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నారుమడుల ను పరిశీలించిన వ్యవసాయాధికారులు.



మొగల్తూరు,జూలై 19 జనం రిపోర్టర్ : నారుమడుల్లో చేరిన నీటిని బయటకు తోడేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని మండల వ్యవసా యాధికారి అబ్దుల్ రహీమ్ సూచించారు. గురువారం ఉదయం నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకూ 74.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. మొగల్తూరు పంచాయతీ పరిధి నక్కావారి పాలెం, ఇంజే టివారిపాలెం, పాలక మ్మచెరువు, రామన్నపాలెం పంచాయతీ అడవిపర్రలలో మునిగిన నారుమ డులును ఏవో పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఆకుముల్లో చేరిన నీరు ఎక్కువ రోజులు నిలిచిపో కుండా ఇంజన్లతో నీరు తోడటం లేదా ఆకుమడి గట్లును తెగకొట్టి నీరు బయటకు వెళ్ళేలా చూడాలన్నారు. ఆకుమడుల్లో నీరు బయటకు వెళ్ళడం ఆలస్యమైతే వెదజల్లే పద్ధతిలో సాగు చేపట్టాలని సూచించారు. రై తులకు అవసరమైన సలహాలు సూచనలు అందించేందుకు తాను, తమ సిబ్బంది అందుబాటులో ఉం టారని ఏవో రహీమ్ తెలిపారు.

## శేరేపాలెం జగనన్న కాలనీలో లాగని ముంపునీరు.

### జ్వరాల బారిన పడుతున్న కాలనీ వాసులు.



మొగల్తూరు,జూలై 19 జనం రిపోర్టర్ : మండలంలోని శేరేపాలెం జగనన్న కాలనీలో మౌలిక సదు పాయాలు లేకపో వడంతో వర్షాకాలంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ళస్థలాలు పొందిన లబ్దిదారులను తక్షణమే ఇళ్ళు నిర్మించాలని అప్పుడు మాత్రమే రహదారులు ఇతర సదుపాయాలు కల్పిస్తామని నాటి ప్రభుత్వం అధికారులు, నాయకులు చెప్పడంతో లబ్దిదారులు అష్టకష్టాలు పడి ఇళ్ళు నిర్మించుకుని నివాసాలు ఏర్పాటు చేసుకున్నామని లబ్దిదారులు చెబుతున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీలో కనీసం రహదారులు లేకపోవడం, ఇతర సదుపాయాలు లేకపోవడంతో వర్షం నీరు ఇళ్ళ చుట్టూ నిలిచిపోవడంతో ఇంటి నుండి బయటకు రాలేని పరిస్థితి నెలకొందని కాలనీ వాసులు తెలి పారు. కాలనీలో వర్షాలు కారణంగా నీరు నిల్వ ఉండిపోవడంతో దోమల బెడద పెరిగి కాలనీ వాసులు, చిన్నారులు రోగాల భారిన పడుతున్నామని స్థానిక పంచాయతీ పాలకవర్గం తమ సమస్యను పట్టించుకో వడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం కాలనీలో కనీసం రహదారి నిర్మాణం చేసి మురుగునీరు వెళ్ళే మార్గాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## శ్రీరామ గిరి గ్రామాన్ని సందర్శించిన జమాల్ ఖాన్.

### – త్రాగునీటి సమస్యను తెలుపుతున్న గ్రామస్తులు.

వి.ఆర్.పురంజూలై 19 జనం రిపోర్టర్ : శ్రీరామగిరి గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విఆర్ పురం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో పలు నివాసాల్లో వర్షపు నీరు ప్రవేశించడంతో ప్రజలు ఇబ్బందులకు గురైనరని తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ శుక్రవారం గ్రామానికి చేరుకొని బాధితులతో మాట్లాడినారు. ఎడతెరిపి లేని వర్షం కారణంగా వర్షపు నీరు నివాసాల్లో వచ్చి చేరిందని తీవ్ర అసౌకర్యానికి గురైన ప్రజలకు జమాల్ ఖాన్ భరోసా ఇస్తూ వర్షపు నీరు మళ్ళించేందుకు గాను అధికారులతో మాట్లాడి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తానని తెలిపారు. గ్రామస్తులు సమస్యలు తెలుపుతూ తమ గ్రామానికి పూర్తిస్థాయిలో పునరావాస ప్యాకేజీ ఇవ్వలేదని ఆరండార్ కాలనీలు కూడా కొంతమందికి నిర్మించలేదని అందుకుగాను త్వరగా మిగతా వారికి కూడా ఆర్ అంటారు కాలం లేదు నిర్మించినట్లయితే తమ పునరావాసానికి వెళ్తామని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని జమాలా?న్ని గ్రామస్తులు ఈ సందర్భంగా కోరినారు. త్రాగునీటి సమస్య గత వారం రోజుల నుండి గ్రామంలో త్రాగునీటి సమస్యనెలకొందని బోరు పూ డిపోవడంతో ఈ సమస్య వచ్చిందని త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరించాలని గ్రామస్తులు జమాల్ ఖాన్ను కోరడమైనది. ఆర్డబ్ల్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, సర్పరాజ్, ముత్యాల రామారావు, సూఫీ, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం వాగు, లో లెవెల్ బిడ్జిని

## పరిశీలించిన ఐటీడీఏ పీవో. సర్పంచ్



వి. ఆర్. పురం , జూలై 19 జనం రిపోర్టర్ :అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రేఖ పల్లి పంచాయతీలో గల అన్నవరం ఉమ్మడివరం గ్రామాల మధ్యలో గల లో లెవెల్ బ్రిడ్జిని ఐటీడీఏ పీవో కావూరి చైతన్య సర్పంచ్ పూనం సరోజిని తో పాటు సిపిఎం నాయకుల బృందం శుక్రవారం పరిశీలించారు. వర్షాకాలం తుఫాన్ కారణంగా గత ఐదు రోజులుగా కురుస్తున్నభారీ వర్షాలకు వాగు పొంగి ప్రవహించడంతో అడవిలో నుండి కర్ర మొ ద్దులు వచ్చి బ్రిడ్జికి అడ్డుపడటంతో బ్రిడ్జి ప్రమాద స్థాయికి చేరిన విషయం తెలుసుకున్న వారు జేఈ డి ఏ లతో మాట్లాడి జెసిబి తెప్పించి బ్రిడ్జి కి అడ్డుపడిన కర్రమో ద్దులను తీయించి రహదారి సుగమం చేయించారు. ఈ కార్యక్రమంలో పూనం సత్యనారాయణ పంకు సత్తిబాబు పోలీస్ శాఖ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద ప్రదేశాలను పరిశీలించిన ఐటీడీఏ పీవో



వి. ఆర్. పురం, జూలై 19 జనం రిపోర్టర్ :అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటీడీఏ పి ఓ కావూరు చైతన్య శుక్రవారం మండలంలో పర్యటించారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు పొంగి ప్రవహించిన మండలంలోని అన్నవరం వాగును పరిశీలించి వాగు వంతెన క్రింద మట్టి జారీ పోయి ఏర్పడిన గుంతలను ఆయన పరిశీలించి వెంటనే రిపేరు పనులు చేపట్టవలసినదిగా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం పోచవరం గ్రామం దగ్గరలో కొండగుట్ట నుండి జారిపడిన రాళ్ళను మట్టిని ప్రోక్లైన్లతో తొలగించుచున్న పనిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మౌలానా పా జిల్, వీఆర్వోలు సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన

### : తహసిల్దార్ ప్రసాద్



నరసాపురం జూలై 19 జనం రిపోర్టర్ :నరసాపురం మండలం లో అధిక వర్షాలకు ముంపుకు గురైన అరుందతిపేట, కొత్త నవరసపురం, పాతనవరసపురం లలో గల ముంపు ప్రాంతములను బియ్యపు తిప్ప స్లుయిస్ ను ఏఈ హెడ్ వర్క్ డివిజన్ నర్సాపురం వారితో కలసి తాసిల్దార్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షం కారణంగా తూర్పుతాళ్ళు,చామకూరిపాలెం, లక్ష్మణేశ్వరం లలో మొత్తం 3 ఇల్లు దెబ్బతిన్నాయని,మండలములో 123.70 హెక్టార్ల ఆకుమడులు నీట మునిగియన్నారు.

# రైతులు రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### -రుణమాఫీ చరిత్రలో నిలిచిపోయే బృహత్తర కార్యక్రమంశీ

### -రైతుల సూచనల మేరకే రైతు భరోసా అమలు చేస్తాం

### -అతి త్వరలో పంటల బీమా పథకానికి రూపకల్పన

### -రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది..

### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు..





కరీంనగర్ బ్యూరో, జూలై 19 జనం రిపోర్టర్ : తెలంగాణలోని రైతులందరి సూచనలు అభిప్రాయాలను క్రోడీకరించి రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రైతు సంక్షేమానికే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. మా దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ బైపాస్ రోడ్ లోని వీ కన్వెన్షన్ హాల్లో రైతు భరోసా పథకం అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి రైతుల నుంచి మంత్రి వర్గ ఉప సంఘం అభిప్రాయాలు సేకరించింది. ఈ సమావేశానికి జిల్లా ఇంఛార్జి మంత్రి రాష్ట్ర నీటిపారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ ఎమ్మెల్యేలు, కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల బృందం రైతుల నుంచి అభిప్రాయం సేకరించింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు భరోసాను అందించేందుకు రైతుల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. వారి సూచనలు అభిప్రాయాలను పరిగణనులకు తీసుకొని రైతు భరోసాను పకడ్బందీగా అమలు చేస్తామని, వ్యవసాయం రంగం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ఎంత కష్టమొచ్చినా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. పంటల బీమా పథకం కూడా అమలు చేసేందుకు రూపకల్పన చేస్తున్నామని వెల్లడించారు. అతి త్వరలో ఈ పథకాన్ని అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులను పంటల బీమా ద్వారా సాయం అందించి ఆర్థికంగా ఆదుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వమే భీమా డబ్బులను చెల్లించి పంటల బీమా అమలు చేస్తుందని తెలిపారు. రైతులు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ నంబర్ వన్ గా నిలవాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు గడించవచ్చని, ఇతర పంటలు అంతర పంటగా సాగు చేసుకోవచ్చని తెలిపారు. అంతర పంటలు సాగు చేసుకునేందుకు సైతం ప్రభుత్వం సహాయం అందిస్తుందని చెప్పారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎలాంటి ఆందోళన ఉండదని, ఇంటికొచ్చి పంట ఉత్పత్తులను కొనుగోలు చేసుకుని వెళ్తారని వెల్లడించారు. సాఫ్ట్వేర్లు, కలెక్టర్లకు వచ్చే నెల జీతం లాగా రైతులకు ఆదాయం వస్తుందని, ఈ పంట సాగు పై రైతులు దృష్టి సారించాలని సూచించారు. మంచి మద్దతు ధర చెల్లించి పంటను వ్యాపారులు కొనుగోలు చేసుకుని వెళ్తారని పేర్కొన్నారు. 100 లక్షల మెట్రిక్ టన్నుల అవసరాలకు గాను 3.9 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి మాత్రమే అవుతున్నదని తెలిపారు. ఇంకా 97 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తికి ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ మనమే ఎక్కువగా పండిస్తే ఆయిల్ దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. , తాను 1992 నుంచి ఈ పంటను సాగు చేస్తున్నానని తెలిపారు. అన్ని జిల్లాల్లో ఆయిల్ ఫాం సాగు చేసుకోవచ్చని, దీనిపై దృష్టి సారిస్తే ఎక్కువగా ఉత్పత్తి చేయగలిగే రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవిస్తుందని పేర్కొన్నారు. రైతులు ఆనందంగా ఉంటేనే , రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతులకు పథకాలు సక్రమంగా అందితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. ఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కఠినమైన దీక్షతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు నెరవేరుస్తుందని పేర్కొన్నారు. అందుకోసమే రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి తీరుతున్నామని స్పష్టం చేశారు.

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ....

తమ ప్రభుత్వం రైతును రాజు చేయడమే లక్ష్యంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రైతుల సూచనల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునేందుకే రైతు భరోసా పై సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వారి అభిప్రాయాలను తీసుకొని విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఆరు నూరైనా రుణమాఫీ అమలు అమలు చేస్తామని చెప్పి నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఖజానాలో ఎంత ఇబ్బంది ఉన్నా వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం రెండు లక్షల రుణ మాఫీ చేసిందని పేర్కొన్నారు. 31 వేల కోట్ల రూపాయల రైతుల పంట రుణాలను మాఫీ చేస్తున్నామని వెల్లడించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే, ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా వారు రైతుల గురించి మాట్లాడడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏనాడు రైతుల గురించి మాట్లాడలేదని, వారి వైఖరి మార్చుకోవాలని సూచించారు. రుణమాఫీ బృహత్తర కార్యక్రమమని, రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు. ఆరు నూరైనా అన్ని గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపిస్తున్నామని పేర్కొన్నారు.

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ....

రైతు రుణమాఫీ పథకం చరిత్రలో నిలిచిపోతుందని సాగునీటి, పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 18 న ఒక్కరోజే 11 లక్షల మంది రైతుల ఖాతాల్లో 7000 కోట్లు జమ చేసిందని పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలో ఒకేసారి ఇంత స్థాయిలో ఎక్కడ రుణమాఫీ జరగలేదని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆ ప్రక్రియలో భాగంగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో 25 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, తమ ప్రభుత్వం ఏడు నెలల్లో 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నదని తెలిపారు. రైతుల సూచనలు పరిగణనలోకి తీసుకొని రైతు భరోసా అమలు చేస్తామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారిస్తానని తెలిపారు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....

రైతు భరోసాపై ప్రతిపక్షాలు చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని రెవెన్యూ, హౌసింగ్, పౌరసరపరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని వారి సూచనల ప్రకారమే రైతు భరోసా అందిస్తామని తెలిపారు. గత పాలకులు నాలుగు గోడల మధ్య కూర్చొని విధానమైన నిర్ణయాలు తీసుకునే వారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అలా కాకుండా రైతుల అభిప్రాయాలను సూచనలను తీసుకొని రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. నిజమైన రైతులకు పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐటి దాఖలు చేసే రైతులకు కూడా రైతు భరోసా అందిస్తామని, దీనిపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. గతంలో లాగా ఇష్టారాజ్యంగా పెట్టుబడి సాయం అందించబోమని స్పష్టం చేశారు. 25 రోజుల్లో 31 వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశంలో ఎక్కడా జరగలేదని పేర్కొన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి గత పాలకులకు లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు.

### రావణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.....

రైతుల ఆకాంక్షల కనుగుణంగా రైతు భరోసా పథకం అమలు చేస్తామని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. వ్యవసాయము, రైతులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. రైతులను రాజులు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రైతులు, రైతు సంఘాల నాయకులు, మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు అందరి సూచనలు తీసుకొని రైతు భరోసాను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. ఎన్ని అవంతరాలు ఎదురైనా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజలను పక్కదారి పట్టించడం ఇకనైనా మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాసు, అద్దూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ సలహాదారు హర్కర్ వేణుగోపాల్, మానకొండూర్, పెద్దపెల్లి, రామగుండం ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ ఠాకూర్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు పమేలా సత్పతి, సందీప్ కుమార్ ఝా, సత్య ప్రసాద్, కోయ శ్రీహర్ష, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో ప్రమాదాలను నివారించండి...

### -ప్రమాదాలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి....

### -త్రైపాక్షిక రక్షణ సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటీయుసి....




రామగుండం జూలై 19 జనం రిపోర్టర్ : హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో శుక్రవారం జరుగుతున్న 48వ. కంపెనీ స్థాయి త్రైపాక్షిక రక్షణ సమావేశానికి అధ్యక్షత వహించిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి




అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్న సింగరేణి సి అండ్ ఎం.డి బలరాం నాయక్ , సింగరేణి రక్షణ అధికారులు, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, నాయకులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్ తో పాటు ప్రాతినిధ్య సంఘం నాయకులు ఉన్నారు.ఇట్టి సమావేశంలో సింగరేణి లో జరుగుతున్న ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరుగకుండా నివారణ కోసం అధికారులు, నాయకులు చర్చించారు.

## జగ్గంపేట మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట , జూలై 19 జనం రిపోర్టర్ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట మండలం ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు అత్తులూరి నాగబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, రెవెన్యూశాఖ,పంచాయతీరాజ్, పశుసంరక్షన శాఖ ఇరిగేషన్, వైద్యశాఖ, గృహ నిర్మాణ శాఖ, ఉపాధి హామీ, ఏపీ ట్రాన్స్ కో,ఏలేరు, వెలుగు, పుష్కర, సాంఘిక సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, రహదారులు అన్ని శాఖలు అధికారులతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ తీసుకున్నారు. సమన్వయంతో పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. భవనాలు శాఖ తదితర శాఖల అధికారులు తో ఆ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేనెహ్రూ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నా ప్రతి ఒక్కరూ అలసత్వాన్ని వీడి నన్ను ఉపయోగించుకుని మండల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నేను 4 హామీలతో ఎన్నికల్లో గెలిచానని ఈ హామీలు నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వమ్మి బిందు మాధవి, ఎంపీడీవో, జగ్గంపేట ఎస్సై, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరద ఉధృతికి కాలువలో కొట్టుకుపోయిన గెదె



రాజవొమ్మంగి, జూలై 19 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని శివారు ప్రాంతాల్లో ఉన్న కాలువలో వరద ఉధృతికి గెదె కొట్టుకుపోయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది గెదె యజమాని పెదిరెడ్ల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం సమయం లో ఈ సంఘటన జరిగిందని అన్నారు గెదె కొట్టుకుపోయి కాలువ దాటేందుకు నిర్మించిన బ్రిడ్జి వద్ద చిక్కుకుందని తెలిపారు స్థానిక యువకులు సహాయంతో మరణించిన గెదెను బయటకు తీయడం జరిగిందని తెలిపారు అనంతరం విఆర్ఓ పంచనామా పరీక్షలు నిర్వహించారు చిన్న పాటి వరదకు కూడా బ్రిడ్జి మునిగిపోతుందని శాంతి నగర్,వయ్యాడ,బొరుగుపల్లి గ్రామాలకు చెందిన నివాసిలు వాపోతున్నారు సంబంధించిన అధికారులు ఎంత పెద్ద వరదలు వచ్చినా ప్రజలు సురక్షితంగా బ్రిడ్జిపై వెళ్ళేలా కొత్త బ్రిడ్జి నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు ఈకార్యక్రమంలో ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,అద్దేపల్లి చిన్నారావు,అప్పాని సత్తిబాబు, స్థానిక యువకులు రైతులు తదితరులు ఉన్నారు

## “పచ్చదనం పరిశుభ్రత మొక్కలు నాటుకుందాం ప్రకృతిని కాపాడుకుందాం”

### -75 వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న

### -22వ వార్డు కౌన్సిలర్ సంధ్య హనుమంత్ రావు



కుత్బుల్లాపూర్ జూలై 19 జనం రిపోర్టర్ : దుందిగల్ మున్సిపల్ పరిధిలోని 75వ వన మహెూత్సవం కార్యక్రమంలో మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ సంధ్య హనుమంత్ రావు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మన ప్రకృతినీ కాపాడుకుందాం అంటూ ప్రతి ఒక్కరికి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.. పచ్చదనం పరిశుభ్రత మొక్కలు నాటండి పరిశుభ్రంగా ఉంచండి అంటూ 22వ వార్డు లో వున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

## బ్రిటన్‌లోని లీడ్స్‌లో అల్లర్లు..
# పోలీసు వాహనాల ధ్వంసం..!



బ్రిటన్ దేశంలోని లీడ్స్‌లో ఒక్కసారిగా పెద్ద ఎత్తున అల్లర్లు జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. గత రాత్రి లీడ్స్ నగరంలో దుండగులు బీభత్సం సృష్టించారు. పెద్ద సంఖ్యలో గుమిగూడి పలు వాహనాలు, బస్సులకు నిప్పు పెట్టారు. కొంత మంది మాస్కులు ధరించి హెయిర్‌హిల్స్ ప్రాంతంలో అల్లర్ల సృష్టించారు. ఈ అల్లరి మూకలు పోలీసు వాహనాలపై కూడా దాడి చేశారు. అయితే, ఈ అల్లర్లకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.

ఇండో-పాక్ యుద్ధ కాలం నాటి 27 మోర్టార్ షెల్స్ లభ్యం..

ఇక, పిల్లల సంరక్షణ ఏజెన్సీ స్థానిక పిల్లలను తీసుకెళ్లడం వల్ల అల్లర్లు ప్రారంభమయ్యాయి. స్థానికంగా ఉన్న పిల్లలను తీసుకెళ్లకుండా ప్రజలు నిరసన తెలిపారు. దీంతో లక్సర్ రోడ్‌లో గందరగోళం నెలకొంది. ఇవాళ ఉదయం హేర్‌హిల్స్ యుద్ధభూమిలా కనిపించింది అని స్థానికులు వెల్లడించారు. అల్లర్ల గుంపు ఆ ప్రాంతమంతటా అనేక చోట్ల హింసకు పాల్పడుతూ.. పలు వెహికిల్స్ ను కాల్చి వేసినట్లు పేర్కొన్నారు. ఈ హింసాత్మక ఘటనతో రంగంలోకి దిగిన పోలీసుల అల్లరిమూకలను తరిమికొట్టారు. ఈ సంఘటనపై లీడ్స్ పోలీసులు కేసు నమోదు చేసుకు.. ఈ గొడవకు కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఇంకా భారీ వర్షాలున్నాయ్.. జాగ్రత్త?




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలను హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం 2-3 రోజుల్లో మరింత బలపడి ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో రేపు ప్రకాశం,నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాల పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శ్రీకాకుళం,మన్యం,అల్లూరి, కాకినాడ,కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ చెప్పింది. అలాగే విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. అందుకే లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ప్రజలు వరద ప్రవహించే వాగులు,కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రింద ఉండరాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గురువారం సాయంత్రం 7 గంటల నాటికి ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 137మిమీ అధిక వర్షపాతం నమోదు అయ్యిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కొయ్యలగూడెంలో 111మిమీ, కోనసీమ జిల్లా మండపేటలో 96మిమీ, తూర్పుగోదావరిజిల్లా కడియంలో 92మిమీ, నిడదవోలులో 91మిమీ వర్షపాతం నమోదు అయ్యింది.

## భద్రాచలం వద్ద 24 అడుగులకు చేరిన వరద నీరు..

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల గోదావరి స్వల్పంగా వరద పెరిగింది. ప్రస్తుతం గోదావరి భద్రాచలం వద్ద 24 అడుగుల వద్ద చేరుకొని ఉంది.. ఇది మరి కొంత పెరిగే అవకాశం కనబడుతుంది.మరోవైపున తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టులకి భారీ ఎత్తున నీళ్లు రావడంతో గేట్లు ఎత్తి గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కిన్నెరసాని ప్రాజెక్ట్ నుంచి 25 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు నీటి సామర్థ్యం 407 అడుగులు కాగా వరద ప్రభావం పెరుగు తుండటంతో ప్రస్తుతం 43 అడుగులకి చేరింది .దీంతో గత రాత్రి కిన్నెరసాని గేట్లని ఎత్తారు అదేవిధంగా తాలి పేరు ప్రాజెక్టుకు కూడా పూర్తిస్థాయి నీటిమట్టం రావటంతో 1.50 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరి విడుదల చేశారు.

: భయపడిన పాకిస్తాన్ షాబాజ్ ప్రభుత్వం.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లపై నిషేధం

ఇకపోతే నిన్న అశ్వరావుపేట వద్ద 16 సెంటీమీటర్ల వర్షం నమోదయింది. ఇటీవల కాలంలో ఇక్కడ ఇంత పెద్ద వర్షం ఎప్పుడు పడలేదు భారీ వర్షం నమోదు కావడంతో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. పెదవాగు ప్రాజెక్టు నిండిపోయింది పెదవాగు ప్రాజెక్టు సామర్థ్యానికి మించి నీళ్లు చేరాయి. దీంతో మూడు గేట్లని పూర్తిగా వదిలినప్పటికీ బండు మీద నుంచి నేటి ప్రవాహం జరిగింది. ఇకపోతే పెదవాగు ప్రాజెక్ట్ పక్కనే ఉన్న నారాయణపురం వాగు పొంగింది. నారాయణపురం వాగులో అదేవిధంగా సరిహద్దు ప్రాంతాల్లో 50 మంది చిక్కుకొనిపోయారు. దీంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సమాచారం అందించడం తో స్పందించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం అధికారులతో మాట్లాడారు. రెండు ప్రభుత్వాలు రెండు హెలికాప్టర్ ని సంఘటన స్థలానికి పంపించారు. హెలికాప్టర్ ద్వారా 26 మందిని అదేవిధంగా ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఎయిర్ బోట్ల ల ద్వారా 25 మందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. కాగా పెదవాగు ప్రాజెక్టుకి మూడు చోట్ల స్వల్పంగా గండిపడింది. అయితే గత రాత్రి నుంచి వర్ష ప్రభావం తగ్గటంతో ఈ ప్రాంత వాసులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ముందస్తు నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజల్ని అధికారులు తరలించారు.

## రుణమాఫీ వేదికల్లో గందరగోళం..



రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం రసాభాసగా మారింది. రుణమాఫీ సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ వరంగల్, కరీంనగర్, మంచిర్యాల తదితర జిల్లాల్లో గందరగోళ వాతావరణం నెలకొన్నది. వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం బొల్లికుంటలోని రైతు వేదికలో ఇద్దరు రైతులు పోటాపోటీగా మైక్ లాక్కొన్నారు. 2017లో రుణం తీసుకున్న రైతులు చేపట్టిన నిరసనలతో రైతు వేదిక దద్దరిల్లింది. 344 మంది లబ్ధిదారులకు కనీసం 50 మంది కూడా హాజరు కాలేదు. గుంట భూమి లేని నాయకులు కూడా కార్యక్రమానికి హాజరై కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినదించారు. ఈ కాన్ఫరెన్స్‌కు మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు హాజరుకాలేదు. ఉమ్మడి కరీంనగర్ పరిధిలోని జగిత్యాల జిల్లా కథలాపూర్, పెద్దపల్లి జిల్లా ఓదెల, జూలపల్లి మండలం తేలుకుంటలోని రైతు వేదికలు రైతులు లేక బోసిపోయాయి. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా సీఎం, మంత్రులు మాట్లాడుతున్న సమయంలో కొన్ని నిమిషాలు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో రైతులు ఇబ్బందిపడ్డారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ కాంగ్రెస్‌లో మరోసారి వర్గపోరు బహిర్గతమైంది. రుణమాఫీ సంబురాల్లో కొందరు కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసేందుకు సిద్ధమవుతుండగా, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మూల రాజిరెడ్డి అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. తనకు చెప్పకుండా ఎవరు చేయమన్నారంటూ అదే పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు అయిత హిమవంతరెడ్డిపై మండిపడ్డారు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఫ్లెక్సీల రగడ రాజుకున్నది. రుణ మాఫీ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెన్నారావుపేట రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇందులో తమ ఫొటోలు పెట్టలేదని కొందరు, కింది వరుసలో పెట్టారని మరికొందరు బాహాటంగానే విమర్శలకు దిగారు. దిలావర్‌పూర్, జూలై 18 : రైతు రుణమాఫీపై రేవంత్‌రెడ్డి ప్రకటన చేస్తున్న సమయంలో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌కు చెందిన ఓ యువకుడు సామాజిక మాధ్యమంలో అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు.

# రామేశ్వరం ఆలయం పెద్ద మిస్టరీ..

భారతదేశంలో ఎన్నో అద్భుతమైన దేవాలయాలు ఉన్నాయి. నీటిలో, ఆకాశాన్ని తాకేంత ఎత్తులో కట్టిన టెంపుల్స్ భక్తులను కట్టిపడేస్తుంటాయి. భక్తి భావనను మనసులో నింపడమే కాకుండా కొన్ని వందల ఏళ్లు వెనక్కి తీసుకెళ్తాయి. అలాంటి అద్భుతమైన దేవాలయాల్లో రామేశ్వరం రామనాథస్వామి గుడి ఒకటి. హిందువులకు వారణాసి తర్వాత రామేశ్వరం అత్యంత ముఖ్యమైన ప్రదేశంగా నిలుస్తోంది. హిందువులు జీవితకాలంలో ఒక్కసారైనా ఈ రెండు పుణ్యక్షేత్రాలకు వెళ్లాలని భావిస్తారు. మరి రామనాథస్వామి ఆలయం విశేషాలు ఏంటో తెలుసుకుందాం. రామాయణం ప్రకారం, రాముడు 14 ఏళ్ల పాటు వనవాసం పూర్తి చేసుకున్న తర్వాత రామేశ్వరంలో చాలా సమయం గడిపాడని చెబుతారు. రావణుడిపై విజయం సాధించిన తర్వాత, రాముడు తన సోదరుడు లక్ష్మణుడు, హనుమంతుడు, వారి వేలాది వానర సైన్యం సహాయంతో రామేశ్వరం చేరుకున్నాడని నమ్ముతారు. ఈ పుణ్యక్షేత్రంలో, రాముడు శివుడిని ఆరాధించి, కొలిచాడని, అందువల్ల ఇక్కడ శైవ, వైష్ణవ మతాలు మెర్జ్ అయ్యాయని విశ్వసిస్తారు. ఈ కారణంగానే రామేశ్వరాన్ని భారతదేశంలోని జాతీయ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రకటించారు.

### 38 మీటర్ల ఎత్తైన గోపురం

తమిళనాడులోని రామేశ్వరం పట్టణంలో ఉన్న రామేశ్వర స్వామి ఆలయం ప్రతి పర్యాటకుడినీ ఆకట్టుకుంటుంది. ఈ ఆలయం అద్భుతమైన నిర్మాణం, పొడవైన నడక మార్గాలు, అందంగా చెక్కిన స్తంభాలతో స్టన్నింగ్‌గా కనిపిస్తుంది. ఉంటుంది. 38 మీటర్ల ఎత్తైన గోపురం ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణ. 1897లో స్వామి వివేకానంద ఈ ఆలయంలో పూజలు చేశారని చెబుతారు. ఇది శివుడు జ్యోతిర్లింగ రూపంలో కొలువై ఉన్న పన్నెండు జ్యోతిర్లింగాలయాలలో ఒకటి. ఈ ఆలయాన్ని సందర్శించాలనుకునేవారు ముందుగా కొన్ని విషయాలు తెలుసుకోవాలి.



### నమ్మకాలు, నిర్మాణ శైలి

ఈ గుడికి వెళ్లే భక్తులు ఆలయ ప్రధాన గర్భగుడిలోకి ప్రవేశించే ముందు, ఆలయానికి సమీపంలో ఉన్న పవిత్రమైన అగ్ని తీర్థం అనే బీచ్‌లో స్నానం చేయాలి. ఇలా చేస్తే శరీరం, ఆత్మ శుద్ధి అవుతాయని, శివుడి ఆశీర్వాదం లభిస్తుందని నమ్ముతారు. ఈ ఆలయం 1,212 స్తంభాలతో నిర్మితమైంది. ఈ స్తంభాలు రామేశ్వర ఆలయానికి బలమైన పునాదిని అందిస్తాయి. ఈ స్తంభాలలో ప్రతి ఒక్కటి అద్భుతమైన హిందూ శిల్పాలతో అందంగా కనిపిస్తాయి. అలాగే, ఈ ఆలయంలోని ప్రతి స్తంభం ఎత్తు 30 అడుగులు. రామేశ్వర స్వామి ఆలయంలో జరిగే కళ్యాణోత్సవం చాలా ప్రత్యేకమైనది, పవిత్రమైనది. ఈ వేడుకల్లో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు పాల్గొంటారు.

### దేవాలయం ప్రాముఖ్యత

రామాయణంతో రామనాథస్వామి ఆలయానికి సంబంధం ఉంది. రామాయణంలో రాముడు రావణుడిని వధిస్తాడు, రావణుడు హాఫ్-బ్రాహ్మిణ్. బ్రాహ్మణుడిని చంపడం మహా పాపం కాబట్టి రాముడు మహా పాపం చేసినట్లు అవుతుంది. ఈ పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి, రాముడు ఒక లింగాన్ని స్థాపించాడు. ఈ లింగం రామనాథస్వామి ఆలయంలో ప్రతిష్ఠించడం జరిగింది. అందుకే ఈ టెంపుల్ హిందూ మతస్థులకు అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా మారింది. ఈ ఆలయం హిందువులు అత్యంత పవిత్రంగా భావించే చార్ ధామ్స్‌లోనూ ఒకటిగా ఉంది. వైష్ణవ యాత్రికులకు ఈ ధామాలను ఆది శంకరాచార్య నిర్వచించారు. ఆది శంకరాచార్య వైష్ణవ యాత్రికులకు ఈ పవిత్ర ధామాల ప్రాముఖ్యతను వివరించారు.

# నేడు ఆ నాలుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు

హైదరాబాద్: రాష్ట్రంలో వర్షాలు దంచికొడుతున్నాయి. ములుగు, భద్రాద్రి, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో శుక్రవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అదేవిధంగా భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలో భారీ వానలు పడుతాయని వెల్లడించింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈనేపథ్యంలో ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అదేవిధంగా శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీగా, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న-సిరిసిల్ల, జయశంకర్-భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాల్లో 20 సెంటీమీటర్లకు వర్షం కురుస్తుందని హెచ్చరించింది.

### పెద్దవాగుకు పొంచిఉన్న ప్రమాదం..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి సమీపంలోని పెదవాగుకు వరద ఉధృతి పెరిగింది. దీనికితోడు పైనున్న కొండలు, గుట్టలపై నుంచి కూడా వరద ప్రాజెక్టులోకి చేరడంతో స్థాయికి మించి జలాలు రావడం వల్ల వాగు కట్టకు రెండుచోట్ల గండి పడింది. దీంతో అప్రమత్తమైన అధికారులు లోతట్టు ప్రాంతంలో ఉండే గుమ్మడవల్లి గ్రామంలోని 300 కుటుంబాలు, కొత్తూరు గ్రామంలోని 200 కుటుంబాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రాజెక్టుకు రెండుచోట్ల గండిపడిన దృష్ట్యా.. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందో తెలిసే పరిస్థితి లేదని ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు. పోలీసు, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అక్కడే ఉండి పరిస్థితిని అంచనా వేయడంతోపాటు ఎప్పటికప్పుడు వరద ఉధృతిని సమీక్షిస్తున్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచారు. అయితే ప్రాజెక్టు వరద నీరు దిగువకు వెళ్తుండటంతో ఏపీ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం గుళ్లవాయి, మాధారం, రెడ్డిగూడెంతోపాటు మరో నాలుగు గ్రామాల ప్రజలను అక్కడి అధికారులు అప్రమత్తం చేశారు. వరద నీరంతా ఆయా గ్రామాల మీదుగా రుద్రంకోట వద్ద గోదావరిలో కలుస్తుంది.



# ఎడతెరపిలేని వానలు.. పొంగిన వాగులు



-బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ఉధృతం కావడంతో ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం నుంచి ఎడ తెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభిం చింది. ఏలూరు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవడంతో వేలేరు పాడు మండలంలో జల విలయం తాండవించింది. క్షణాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. రహదారులన్ని నీట మునిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎద్దు వాగు బ్రిడ్జిపై నుంచి కొన్ని మీటర్ల ఎత్తున వరద ప్రవహించటంతో వరద తీవ్రతకు వంతెనకు ఇరు వైపులా నిర్మించిన అప్రోచ్ రోడ్డు కొట్టుకు పోయి కేవలం వంతెన మాత్రం మిగిలింది. పెదవాగు ప్రాజెక్టు ఎగువ భాగంలోని గుబ్బల మంగమ్మ అటవీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తీవ్రస్థాయిలో వరద పోటెత్తింది. ఆరు మీటర్ల సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు బుధవారానికే ఐదు మీటర్ల నీటిమట్టం చేరుకుంది. అతి భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టుకు కనివినీ ఎరు గని రీతిలో వరద వచ్చి పడింది. అధికారులు ప్రాజెక్టు మూడు గేట్లకు రెండింటిని మాత్రమే తెరవగలిగారు. మూడో గేటు తెరిచేందుకు నానా అగచాట్లు పడ్డారు. వరద తీవ్రత అధికమై ప్రాజెక్టు కట్ట మీద నుంచి నాలుగుచోట్ల వరద పొంగిపొర్లింది. చివరకు అధికారులు మూడో గేటు తెరిచేందుకు శతవిధాలా ప్రయత్నించి సఫలమయ్యారు. 17 వేల క్యూసెక్కుల వరదనీటిని దిగువన ఉన్న పెదవాగులోకి వదిలివేశారు. ప్రాజెక్టుకు అంతకంతకు వరద పెరుగుతూనే ఉండటంతో ఆ ప్రభావం కట్టపైపడి పలు చోట్ల గండిపడే ప్రమాదం ఏర్పడింది. ఏ క్షణమైనా ప్రాజెక్టు కట్ట తెగిపోనుందనే సమాచారంతో అటు తెలంగాణ, ఇటు ఆంధ్రా అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టుకు దిగువనే ఉన్న గుమ్మడిపల్లి గ్రామాన్ని ఖాళీ చేయించే దిశగా కొత్తగూడెం భద్రాద్రి జిల్లా కలెక్టర్ చర్యలు ప్రారంభించగా మండలంలోని 10 గ్రామాల ప్రజలను స్థానిక రెవెన్యూ అధికారులు ఫోన్ల ద్వారా అప్రమత్తం చేసి వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలని సూచించారు. ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న కమ్మరగూడెం, అల్లూరినగర్, కోయ మాధారం, ఒంటిబండ, ఊటగుంపు, రామవరం, గుళ్ళవాయి, గ్రామాల్లోకి వరద పోటెత్తింది. వాగులను తలపిస్తూ ఈ గ్రామాల్లో వరద ప్రవహించటంతో కొన్ని ఇళ్ళు నేలమట్ట మయ్యాయి. కమ్మరగూడెంలోకి పెద వాగు వరద గ్రామాన్ని ముంచి వేయడంతో గ్రామస్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సమీపంలోని కొండ గుట్టపైకి పరుగెత్తి ప్రాణాలు దక్కించుకున్నారు. పెదవాగు ఉధృతి కారణంగా అల్లూరినగర్, రెడ్డిగూడెం గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిపైకి వరద ఉధృతంగా ప్రవహించటంతో రోడ్లు కొట్టుకుపోయాయి. వేలేరుపాడు, రుద్రమ్మకోట రహదారిపై వరదతో రాకపోకలు నిలిచాయి. వేలేరుపాడు, కోయిద రహదారి మధ్య అనేకచోట్ల రహదారికి గండ్లుపడ్డాయి. నాళ్ళవరం కాలనీ సమీపంలో కొండ వాగులు పొంగటంతో పశువులు వరదలో కొట్టుకు పోయాయి. మొత్తంగా వేలేరుపాడు మండలాన్ని భారీ వర్షం అతలకుతలం చేయడంతో కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో ఉదయం నుంచి సరఫరా నిలిచిపోయింది.

# జగన్..ఇంకా బీజేపీని నమ్ముకుని కూర్చుంటారా?

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 12 వరకు కొనసాగుతాయి. మొత్తం 16 రోజుల పాటు లోక్‌సభ, రాజ్యసభ సమావేశమౌతాయి. 23వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

ఎల్లుండి ఆల్ పార్టీ..

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించబోతోంది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ఒక్క రోజు ముందు అంటే 21వ తేదీన ఈ భేటీ ఏర్పాటైంది. అన్ని పార్టీల సభా పక్ష నాయకులు దీనికి హాజరు కావాల్సి ఉంటుంది. ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా ఉభయ సభల కార్యకలాపాలను సజావుగా కొనసాగేలా చూడాలని కేంద్రం.. విజ్ఞప్తి చేసే అవకాశం ఉంది. అలాగే- సభలో ప్రవేశపెట్టబోయే కొన్ని కీలక బిల్లులపైనా చర్చించవచ్చు.

రేపు పార్లమెంటరీ పార్టీ..

ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలుపునిచ్చారు. శనివారం తాడేపల్లిలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఈ భేటీ ఏర్పాటు కానుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎంపీలకు జగన్ దిశానిర్దేశం చేస్తారు.

వ్యూహాలకు పదును

తెలుగుదేశం పార్టీ- జనసేన.. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమిలో భాగస్వామ్య పక్షాలుగా కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో- తన వ్యూహాలను మార్చుకోవాల్సిన పరిస్థితి వైఎస్ఆర్సీపీకి ఎదురైంది. గతంలో ఎప్పుడు కూడా మోదీ సర్కార్‌తో ఘర్షణ వైఖరికి దిగలేదు వైసీపీ. బీజేపీపైనా ఘాటు విమర్శలకు దిగిన సందర్భాలు లేవు. మోదీతో సత్సంబంధాలు కొనసాగించారు జగన్. ఇప్పుడా పరిస్థితి లేదు. టీడీపీ- జనసేనతో పాటే బీజేపీని కూడా ప్రత్యర్థి పార్టీగానే భావించాల్సి రావడం ఖాయంగా కనిపిస్తోంది. లోక్‌సభలో వైఎస్ఆర్సీపీ నలుగురు సభ్యుల బలం మాత్రమే ఉంది.



రాజ్యసభలో మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. 11 మంది సభ్యులు ఉన్నారా పార్టీకి. ఇక్కడ కూడా ఎన్డీఏకు పూర్తి బలం లేదు. కీలక బిల్లుల విషయంలో వైసీపీ వంటి తటస్థ పార్టీల మద్దతు తప్పనిసరి.

మద్దతా? పోరుబాటా?

గతంలో అన్ని కీలక బిల్లుల విషయంలో ఎన్డీఏకు అండగా నిలిచినప్పటికీ- తెలుగుదేశం పార్టీతో చేతులు కలపడం, ఏపీలో ఆ పార్టీ విజయం సాధించడానికి బీజేపీ పెద్దలు తమవంతు కృషి చేయడం, ఈ క్రమంలో వైఎస్ఆర్సీపీపై రాజకీయంగా దాడికి జగన్‌కు మింగుడుపడని విషయమే.

ఇంకా నమ్ముకుంటే..?

ఈ పరిస్థితుల్లో బీజేపీపై పోరుబాటే లక్ష్యంగా దిగాలని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాజ్యసభలో ఉన్న తమ బలాన్ని ఉపయోగించుకుని బిల్లుల విషయంలో ఎన్డీఏకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వకూడదనే ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఇదే విషయంపై ఎంపీలకు దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.

## రవాణాశాఖలో కొత్తగా 110 మంది ఎంవీఐలు




రవాణాశాఖకు కొత్తగా 110 మంది మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు (ఎంవీఐలు) రాబోతున్నారు. గతంలో ఎంవీఐలకు మూడు నెలల శిక్షణ ఉండేది. కొత్తవారికి ఈ వ్యవధిని పెంచడంతో పాటు విస్తృత శిక్షణ ఇవ్వనున్నారు. ఇటీవల ఇతర రాష్ట్రాల్లోని విధానాలపై అధ్యయనం చేసిన అధికారులు నివేదికను రవాణాశాఖకు అందించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.8,478 కోట్ల భారీ రాబడి లక్ష్యాన్ని నిర్దేశించింది. 2024-25లో లైఫ్‌ట్యాక్స్ రూ.6,024.97 కోట్లు, త్రైమాసిక పన్ను , గ్రీన్ ట్యాక్స్ రూ.75.68 కోట్లు, ఫీజులు 648.10 కోట్లు, ట్రాఫిక్ చలాన్ల రూపంలో రూ.300 కోట్లు, బకాయిల వసూలు రూ.186.03 కోట్లు, యూజర్ చార్జీలు రూ.159.65 కోట్లు ఆర్జించాలని ఆర్థిక శాఖ నిర్ధారించింది. రవాణాశాఖకు రాబడి సమకూర్చే అంశాల్లో లైఫ్ ట్యాక్స్ ఒకటి. 2022-23లో రూ.5,345 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశిస్తే రూ.6,390.80 కోట్ల ఆదాయం వచ్చింది. 2023-24లో రూ.7,212.60 కోట్లకు రూ.6,990.29 కోట్లు వచ్చింది.

## రైతు రుణమాఫీ నేపథ్యంలో రాజీనామా సవాలుపై హరీశ్ రావు




హైదరాబాద్ నేడు తెలంగాణలో మొదటి విడదత రైతు రుణమాఫీ ప్రక్రియ సజావుగా జరిగింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తానంటూ సవాలు విసిరిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన విడుదల చేశారు. తనకు పదవులు కొత్త కాదని, రాజీనామాలు కొత్త కాదని పేర్కొన్న ఆయన ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు మంచి జరుగుతుందంటే తాను ఎన్నిసార్లైనా పదవులకు రాజీనామా చేయడానికి వెనుకాడబోనని అన్నారు. "మరోసారి చెబుతున్నా ఆగష్టు 15లోగా రాష్ట్రంలోని రైతులు అందరికీ రూ.2 లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు. నేను రాజీనామాకు సిద్ధం. చేయని పక్షంలో నువ్వు సిద్ధమా..?" అని సీఎం రేవంత్ రెడ్డికి మరోసారి హరీశ్ రావు సవాలు విసిరారు. 'సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది తమరు' అని హరీశ్ రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కొడంగల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి పారిపోయింది తమరంటూ ప్రస్తావించారు. " రేవంత్ రెడ్డి.. నిరంతరంగా పారిపోయిన చరిత్ర మీది. అనునిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది. పదవుల కోసం మీరు పెదవులు మూసుకొని కూర్చుంటే, మంత్రి, ఎమ్మెల్యే పదవులను సైతం తృణ ప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర నాది" అని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు. కాగా ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానంటూ హరీశ్ రావు సవాలు విసిరారని, ఇవాళ రైతు రుణమాఫీ జరగడంతో మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో హరీశ్ రావు స్పందించారు.

## స్కూళ్లకు వరుసగా 3 రోజులు సెలవులు!



ఈ ఏడాది జూన్ నెల వరకు ఎండలు దంచికొట్టాయి. జూన్ చివరి వారం నుంచి వాతావరణంలో అనూహ్య మార్పులు సంభవించిన వరుసగా వర్షాలు పడుతున్న వస్తున్నాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విపరీతమైన వర్షాలు పడుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో వర్షాల కారణంగా నదులు, జలాశయాలు, కాల్వలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ఆయా రాష్ట్ర వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలర్ట్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యాసంస్థల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అధిక వర్షాల కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నేడు, రేపు స్కూల్స్ కి సెలవు ప్రకటించారు. వివరాల్లోకి వెళితే.. దేశంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా భారీ వర్షాలు పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతో సహా కేరళా, మహారాష్ట్ర, అస్సాంలో భారీ వర్షాల కారణంగా కాల్వలు, చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. కేరళలో భారీ వర్షాలు పడుతున్నాయి. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కేరళా వణికిపోతుంది. పలు ప్రాంతాల్లో వరదలు ముంచెత్తుతున్నాయి. నార్తర్న్ మలబార్ జిల్లాల్లోని కొండ ప్రాంతాల్లో వరదలతో ఇండ్లు నీటమునిగాయి. పలు గ్రామాలు జల దిగ్బంధలో ఉన్నాయి. ఇప్పటికే భారీ వర్షాల కారణంగా ఎమినిది మంది చనిపోయినట్లు అధికారలు వెల్లడించారు. ఈ క్రమంలోనే అక్కడ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించింది ప్రభుత్వం. ఈశాన్య కేరళలోని వయనాడ్, కన్నూర్, కాసర్ గోడ్ ప్రాంతాల్లో గ్రామాలు మొత్తం నీట మునిగిపోయాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే త్రిశూర్, ఇడుక్కీ, కొజికోడ్, ఎర్నాకులం, పల్కాడ్ జిల్లాలకు వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా కేరళా ప్రభుత్వం శుక్రవారం (జులై 19) సెలవు ప్రకటింది. వర్షాలు ఇలాగే కంటిన్యూ ఉంటే రేపు శనివారం కూడా సెలవు ఉండే అవకాశం ఉంది. దీంతో విద్యార్థులు శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులు వరుసగా సెలవులు ఉండబోతున్నాయి. తెలంగాణలో మరికొన్ని రాష్ట్రాల్లో నేటి నుంచి మూడు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కేరళాలో వరదల కారణంగా భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు ఆధికారులు తెలిపారు.c

## నేలజారిన పసిడి ధరలు..

### నేడు ఏకంగా రూ.4,900 క్షీణించిన గోల్డ్ రేటు



చాలా కాలం తర్వాత పసిడి ధరలు నేడు భారీ క్షీణతను చూశాయి. అంతర్జాతీయంగా గోల్డ్ రేట్లకు అను గుణంగా ఇండియాలో నేడు రేట్లు తగ్గాయి. పెళ్లిళ్ల సీజన్ దగ్గర పడుతున్న వేళ భారీగా తగ్గిన గోల్డ్ రేట్లు ఏపీ, తెలంగాణ ప్రజలు షాపింగ్ చేసేందుకు అనుకూలంగా మారాయి. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు నేడు రూ.4,500 తగ్గుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో తగ్గిన గోల్డ్ రేట్లను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.6875, ముంబైలో రూ.6815, దిల్లీలో రూ.6830, కలకత్తాలో రూ.6815, బెంగళూరులో రూ.6815, కేరళలో రూ.6815, వడోదరలో రూ.6820, జైపూరులో రూ.6830, మంగళూరులో రూ.6815, నాశిక్ లో రూ.6818, అయోధ్యలో రూ.6830, గురుగ్రాములో రూ.6830, నోయిడాలో రూ.6830 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేట్లు నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు నేడు రూ.4,900 భారీ క్షీణతను నమోదు చేశాయి. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన గోల్డ్ ధరలను గ్రాముకు గమనిస్తే.. చెన్నైలో రూ.7500, ముంబైలో రూ.7435, దిల్లీలో రూ.7450, కలకత్తాలో రూ.7435, బెంగళూరులో రూ.7435, కేరళలో రూ.7435, వడోదరలో రూ.7440, జైపూరులో రూ.7450, మంగళూరులో రూ.7435, నాశిక్ లో రూ.7438, అయోధ్యలో రూ.7450, గురుగ్రాములో రూ.7450, నోయిడాలో రూ.7450గా ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6815గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7435 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1450 తగ్గటంతో రూ.97,750 వద్ద విక్రయాలు కొనసాగుతున్నాయి.

# అంతకు మించిన అస్పష్టతతో రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైంది.



హైదరాబాద్, : అనేక సందేహాలు, ఎవరికి మాఫీ అయిందో, ఎవరికి కాలేదో, అందుకు కారణం ఏంటో కూడా తెలియని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. రూ. 2 లక్షల రుణమాఫీలో భాగంగా ప్రభుత్వం గురువారం రూ. లక్ష వరకు గల రుణాలను మాఫీ చేసింది. అయితే పూర్తి వివరాలతో ప్రభుత్వం జాబితా ఇవ్వకపోవడం, గోప్యత పాటించడంతో రైతుల్లో గందరగోళం నెలకొన్నది. దీనికి తోడు రుణమాఫీ పొందిన రైతుల జాబితాను చాలా చోట్ల ప్రదర్శించలేదు. రైతులకు సమాచారం కూడా అందించలేదు. దీంతో రైతులు జాబితాలో తమ పేరు ఉందో లేదోనని ఆరా తీస్తున్నారు. తమకు రూ. లక్షలోపే రుణం ఉన్నదని, అయినా జాబితాలో తమ పేరు ఎందుకు లేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు. మరో దఫాలోనైనా తమ రుణం మాఫీ అవుతుందా? అని ఆరా తీస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ జాబితాపై గ్రామాల్లో గందరగోళం నెలకొన్నది. జాబితాలు అస్పష్టంగా ఉండడంతో రైతులు ఇబ్బందిపడ్డారు. కొన్ని గ్రామాలకు బుధవారం రాత్రి జాబితా అందించగా, మరికొన్ని గ్రామాల్లో అయితే గురువారం మధ్యాహ్నం వరకు కూడా జాబితాను విడుదల చేస్తూనే ఉన్నారు. రుణమాఫీ జాబితా విడుదలలో ప్రభుత్వం ఎందుకో కొంత గోప్యత పాటించినట్టు తెలిసింది. అరకొర సమాచారంతో ఇవ్వడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. వాస్తవానికి ప్రభుత్వం ఫలానా జిల్లాలో గానీ, మండలంలో గానీ మొత్తం ఎంతమంది రుణాలు తీసుకున్నారు? ఒక్కొక్కరు ఎంత మొత్తం తీసుకున్నారు? ఎంతమందికి మాఫీ అయింది? ఎంత మొత్తం మాఫీ అయింది? అనే వివరాలతో జాబితా ఇవ్వాలి. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రుణమాఫీ అయిన రైతుల జాబితాను మాత్రమే విడుదల చేసింది. దీంతో జాబితాలో పేరు లేని రైతులు ఆందోళనకు గురయ్యారు. ఒక బ్యాంకు నుంచి రూ. లక్షలోపు రుణాలు గల వెయ్యిమంది రైతుల జాబితాను పంపిస్తే, 200 మంది రైతులతో జాబితా తిరిగి వెనక్కి రావడం గమనార్హం. రుణమాఫీలో నెలకొన్న పలు సందేహాలు, సమస్యలకు బ్యాంకర్లు, అధికారుల వద్ద కూడా సమాచారం కరువైంది. లక్ష లోపు రుణం ఉన్నప్పటికీ తమ పేరు జాబితాలో ఎందుకు లేదంటూ ప్రశ్నించిన రైతులకు అధికారుల నుంచి మౌనమే సమాధానంగా మారింది. తమకు ఇప్పుడు ఎలాంటి వివరాలు తెలియవని, రెండు రోజులు ఆగితే అన్ని వివరాలు చెప్తామని దాటేస్తున్నారు. గతంలో ఒక రైతుకు రుణమాఫీ కాకపోతే ఏ కారణంతో కాలేదో తెలుసుకునే వెసులుబాటు ఉండేదని, కానీ ఇప్పుడు ఆ వెసులుబాటు కూడా లేదని బ్యాంకర్లు తెలిపారు.ఇతర బ్యాంకుల్లో రైతులకు రుణమాఫీ డబ్బులు జమవుతుండగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(ప్యాక్స్)లో జమ కాకపోవడంపై ఆ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై ప్యాక్స్ అధికారులను సంప్రదించగా ప్యాక్స్‌లోని రైతులకు రుణమాఫీ కావడానికి మరో రెండు మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. ప్యాక్స్‌లకు సంబంధించి రుణ మొత్తం సహకార బ్యాంక్ టెస్కాబ్ నుంచి డీసీసీబీల్లోని ప్యాక్స్ అకౌంట్‌లో జమవుతుంది. ప్రభుత్వం ప్రస్తుతం రుణమాఫీ మొత్తాన్ని టెస్కాబ్‌కు పంపించగా ఆ మొత్తం క్రమంగా డీసీసీబీలకు చేరుతున్నది. ఆ తర్వాత ప్యాక్స్‌లలో రైతులవారీగా వివరాలు తీసుకొని ఎవరికి ఎంత మాఫీ అయిందో తేల్చిన తర్వాత రైతుల ఖాతాల్లో రుణమాఫీ మొత్తాన్ని జమ చేయనున్నారు. కాబట్టి ప్యాక్స్‌లలో రుణం ఉన్న రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. రేషన్ కార్డు నిబంధనతో చాలా మంది రైతులకు అన్యాయం జరిగింది. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఒక కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు ఒకరు రూ.60వేలు, మరొకరు రూ.70వేలు, మరొకరు రూ.90 వేల వరకు రుణాలు తీసుకున్నారు. రేషన్ కార్డు నిబంధన పెట్టి కుటుంబం యూనిట్‌గా రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తుండడంతో ఈ కుటుంబానికి తొలి విడతలో రుణమాఫీ కాలేదు. మాఫీ కావాలంటే రూ.20వేలు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 7,383 మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తుండగా తొలి విడతలో 2,667 రైతు కుటుంబాలకు మాత్రం రుణమాఫీ పథకం వర్తించింది. నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని 23 గ్రామాల్లో 1993 మందికి రుణమాఫీ చేశారు. మండలంలోని గ్రామాల్లో 10, 12, 22, 41 ఇలా దాదాపు 19 గ్రామాల్లో వంద కంటే తక్కువ మందికి రుణమాఫీ చేశారు. సగటున ఒక్కో గ్రామాల్లో 20 శాతం నుంచి 30శాతం మందికే రుణమాఫీ వర్తించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం చెప్తున్న లెక్కల ప్రకారం ఉమ్మడి మెదక్ జిల్లాలో 1,53,168 మంది రైతులు ఉన్నారు. వీరిలో సిద్దిపేట జిల్లాలో 53,137 మంది, మెదక్ జిల్లాలో 48,864 మంది, సంగారెడ్డి జిల్లాలో 51,167 మందికి మాత్రమే పంట రుణాలు మాఫీ అయ్యాయి. హుస్నాబాద్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాల్లో మొత్తం 54,739 మంది రైతులు ఉండగా, 10,359 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ దక్కింది. దుబ్బాక మండలంలో 4,694 మంది, మిరుదొడ్డి మండలంలో 3,521 మంది, తొగుట మండలంలో 1,970 మంది, దౌల్తాబాద్ మండలంలో 2,961 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేట జిల్లాలో 1,67,771 మంది, మెదక్ జిల్లాలో 1,53,883 మంది, సంగారెడ్డి జిల్లాలో 1,90.002 మంది రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పంట రుణమాఫీ అయ్యాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రాథమిక సహకార కేంద్రం పరిధిలో ఎనిమిది గ్రామాలుండగా మొత్తం 1,016 మంది రైతులు రుణం తీసుకున్నారు. అందులో లక్ష వరకు రుణం తీసుకున్న రైతుల సంఖ్య 799 మంది కాగా, వీరు తీసుకున్న రుణం రూ.4.93 కోట్లు. లక్షపైన అప్పు తీసుకున్న రైతులు 217 మంది కాగా, వీరు తీసుకున్నది రూ. 3.90 కోట్ల పైనే. ఈ సొసైటీ పరిధిలో ఒక్కరికీ రుణమాఫీ కాలేదు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఎదిర గ్రామంలో 1,365 మంది రైతులు లక్షలు రుణాలు తీసుకుంటే వారిలో కేవలం 653 మందికి మాత్రమే రుణమాఫీ జాబితాలో పేర్లు వచ్చాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 39,380 మంది రైతులకు సంబంధించి రూ.211 కోట్లు విడుదలైనట్టు కలెక్టర్ విజయేందిరబోయి ప్రకటించారు. రూ.లక్ష రుణాలు తీసుకున్న వారంతా సుమారు ఒక లక్ష మందికిపైనే ఉంటారని అంచనా. అయితే, వీరిలో కేవలం 30 శాతం మందికి మాత్రమే రుణమాఫీ వర్తింపజేశారు. వనపర్తి జిల్లాలో 28,408 మంది ఉండగా రూ.156.91 కోట్లు మాఫీ అయింది. గద్వాల జిల్లాలో 1.40 లక్షల మంది రైతులకుగానూ 24,398 మంది రైతులకు రూ. 144 కోట్లు విడుదలయ్యాయి. నారాయణపేట జిల్లాలో 28,684 మందికిగానూ రూ.165,45 కోట్లు మాఫీ అయింది. నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి లెక్కల ప్రకారం 83 వేల మందికి రూ.453 కోట్ల లబ్ధి చేకూరుతుందని ప్రకటించారు. గొల్లగూడ కోఆపరేటివ్ సొసైటీలో మొత్తం 1274 మంది రైతులు రెండు లక్షల వరకు రుణాలు తీసుకోగా, వారిలో లక్ష రుణాలు పొందిన 500 మందికి మాఫీ అయింది. సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ సహకార సొసైటీలో 117 మంది లక్ష లోపు రుణాలు తీసుకున్న వారు ఉన్నారు. వీరిలో ఎంత మందికి రుణమాఫీ వర్తించిందనేదానిపై సాయంత్రానికి కూడా స్పష్టత లేకుండా పోయింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ఎల్‌ఏసీఎస్ పరిధిలో 777 మంది లక్ష రూపాయల్లోపు పంట రుణాలు తీసుకున్న రైతులు ఉన్నారు. 555 మందికి రుణమాఫీ అయింది. కేసీఆర్ సర్కారున్న కాలంలో చెప్పినట్టు రైతులందరికీ రుణమాఫీ చేసిండు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కొందరికే ఇచ్చి మిగిలినోళ్లకు ఇయ్యకుంటే మంచిగుండదు. మా బాధలను రేవంత్ సార్ అర్థం చేసుకోవాలి. రైతులందరికీ రుణమాఫీ చెయ్యాలె. నేనైతే పంటలేసేందుకు 45 వేలు అప్పు తెచ్చిన. రూ.లక్షలోపు లోన్ మాఫీ చేస్తమని చెప్పిండ్రు. కానీ లిస్టుల నా పేరు లేదు. ఏం.. నేను రైతును కాదా?

– రాములు, రైతు, మరికల్, నారాయణపేట జిల్లా

మా అమ్మ జాల లక్ష్మి పేరిట 50 వేలు పాత భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని కెనరా బ్యాంకులో క్రాప్‌లోన్ తీసుకున్నం. కానీ, మా కాంగ్రెస్ సర్కారు ప్రకటించిన రూ.లక్ష లోపు మాఫీ రుణాలల్ల మా అమ్మ పేరు లేదు. చాలా బాధ అనిపించింది. గ్రామస్థాయిలో కాంగ్రెస్ నాయకుడిగా ఉన్న నాకే ఇట్ల జరిగితే ఎట్లా? ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి నాది. మా ఇంట్లోనే రుణమాఫీ జరగలేదు.. నేను బయటకుపొయ్యి ఏం మాట్లాడుత? సెకండ్ లిస్ట్‌లోనైనా మా అమ్మ పేరు వస్తుందో లేదో!

## గ్రూప్ 2 పరీక్షలు వాయిదా!..




హైదరాబాద్, : టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ మేరకు గురువారం సుమారు 50 మంది నిరుద్యోగ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు జరిపిన చర్చల్లో ఈ విషయం తేటతెల్లమైంది. అయితే ఇతర డిమాండ్లపై ఎలాంటి హామీ రాకపోవడంతో ఈ చర్చలు ఫలించలేదని నిరుద్యోగ ప్రతినిధులే తేల్చి చెప్పారు. దీంతో మళ్లీ నిరుద్యోగ ఉద్యమ కాగడా ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ఒకవైపు అభ్యర్థుల వినతిని పట్టించుకోకుండా మొండిగా డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయడానికే సానుకూలత వ్యక్తంచేసింది. ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి, 24 గంటల్లో వెబ్‌నోట్ వచ్చేలా కృషి చేస్తామన్న ప్రభుత్వ ప్రతినిధుల హామీతో నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది. నెలరోజుల తమ పోరాటాలకు ప్రభుత్వం ఒక మెట్టు దిగినా తమ డిమాండ్ల పరిష్కారానికి మాత్రం పూర్తి భరోసా రాలేదని నిరుద్యోగులు మండిపడుతున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం గ్రూప్ 2, 3లో అసలు పోస్టుల సంఖ్యను పెంచుతారా? లేదా? అన్న అంశంపై స్పష్టత కరువైందని ఆగ్రహంతో ఉన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు తమతో జరిపిన చర్చలు ఫలప్రదంగా లేవని నిరుద్యోగ ప్రతినిధులు తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధులుగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మానవతారాయ్, చరణ్‌కౌశిక్, బాలలక్ష్మి తదితరులు నిరుద్యోగులతో చర్చలు జరిపారు. నిరుద్యోగుల తరఫున దాదాపు 50 మంది ప్రతినిధులు ఈ చర్చల్లో పాల్గొన్నట్టు సమాచారం.

### గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:100 సంగతి ఏమైంది?

గ్రూప్-1 మెయిన్స్ కోసం 1:100 నిష్పత్తి అమలు విషయమై నిరుద్యోగ ప్రతినిధులు చర్చల సందర్భంగా నిలదీసినట్టు సమాచారం. దీనిపై సాంకేతిక సమస్యలను సాకుగా చూపి ప్రభుత్వం తప్పించుకోజూస్తున్నదని నిరుద్యోగ ప్రతినిధులు మండిపడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో గ్రూప్ 1 కోసం విడుదల చేసిన జీవో 29ను వెనక్కి తీసుకొని, కొత్తగా అమల్లోకి తెచ్చిన షార్ట్‌ఫాల్ విధానం రద్దు చేసి, కమ్యూనిటీ పోస్టుల వారీగా అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

డిమాండ్ల సాధన కోసం ఉద్యమాలే దిక్కు

ఉద్యోగార్థుల డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమాలే దిక్కని నిరుద్యోగ నేతలు పిలుపునిచ్చారు. కేవలం మొక్కుబడిగానే ప్రభుత్వం చర్చలు జరిపిందని, తమ డిమాండ్లను నెరవేరుస్తామని స్పష్టమైన హామీని ఇవ్వలేకపోయిందని నిరుద్యోగులు మండిపడుతున్నారు. గ్రూప్ 1, జీవో 29 రద్దు, గ్రూప్ 2, 3లో అదనపు పోస్టుల పెంపు, గురుకుల పోస్టుల్లో రీలింక్విష్‌మెంట్ అమలు, నిరుద్యోగ భృతి, జీవో 46న రద్దు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలండర్ విడుదల వంటి డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ స్పష్టం చేసింది.

# రుణ మాఫీతో సంతోషంగా ఉంది

తుర్కపల్లి, జూలై 18: ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజుగా చూడాలనే గొప్ప లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే రైతు రుణమాఫీ పథకమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రైతు సంబరాల్లో భాగంగా రైతులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వరంగల్ డిక్లరేషన్ ద్వారా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఒకే సారి రూ.2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకోని సాహసోపేతమైన నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్నారన్నారు. మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ అప్పచెబితే కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చుతూ, వడ్డీ కడుతూ రూ.61లక్షల కోట్ల తో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. అందులో రూ.31వేల కోట్లు రైతులకే వెచ్చించిందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన అభయ హస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ఆరు నెలల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రభుత్వం రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందన్నా రు. మహిళల ఆత్మగౌరవం కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్ సౌకర్యంతో 63కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణించారని, అందుకు ప్రభుత్వం రూ.2.153లక్షల కోట్లు ఆర్టీసీకి కేటాయించిందన్నారు. 40లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు రూ.168కోట్లు ఖర్చు చేసిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను 46లక్షల మందికి ఇచ్చేందుకు రూ.168కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూ.680కోట్లు చెల్లించగా, 40లక్షల మంది లబ్ధి పొందారన్నారు. ఆగస్టు 15 లోగా రూ.2లక్షల రుణమాఫీ ఏక కాలంలో అవుతుందన్నారు. కార్యక్రమంలో సింగిరెడ్డి నర్సింహరెడ్డి, సురేశ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శ్యాంసుందర్, ఏడీఏ పద్మావతి, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో ఝాన్సీలక్ష్మీబాయి, ఏవో దుర్గేశ్వరి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రతిపక్షాలకు చెంపపెట్టు : ఎమ్మెల్యే కుంభం

వలిగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రైతు రుణమాఫీ ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టు లాంటిదని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతు కే.జెండగేతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మూడు వాయిదాల్లో రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దేవ్‌సింగ్, మండల వ్యవసాయ అధికారి అంజాని దేవి, మండల్ స్పెషల్ ఆఫీసర్ జగన్ ఆనంద్‌రావు, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో జితేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ, పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, ఉమబాల్‌నర్సింహ, నాయకులు కుంభం విద్యసాగర్‌రెడ్డి, వెంకటపాపిరెడ్డి, తుమ్మాల యుగేందర్‌రెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి, బడుగు సత్యనారాయణ, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, గరిసే రవి, పల్సం సతీష్, వంగాల అశోక్, రామ్‌రెడ్డి, నాగేశ్వర్, లింగయ్య, సహదేవ్, సంజీవరెడ్డి, పాల్గొన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.1లక్ష వరకు ఉన్న రుణాలను గురువారం మాఫీ చేసింది. గురువారం సాయంత్రం రుణమాఫీ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించి, రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసింది. జిల్లాలో తొలి దఫా 36,483మంది రైతులకు రుణమాఫీ జరిగింది. ఓ వైపు వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుండటం, అటు ప్రభుత్వం రుణమాఫీకి శ్రీకారం చుట్టి రూ.1లక్ష వరకు రుణాలు మాఫీ చేయడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బ్యాంకులో రుణాలు తీసుకుంటే 11శాతం వడ్డీ ఉంటుంది. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ పోగా రైతులకు పావలా వడ్డీకే రుణాలు లభిస్తాయి. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లితే 24శాతం, అంతకు పైగా వడ్డీ ఉంటుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com